teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక



## తెలంగాణకు కొత్త గవర్నర్‌గా సి.వి రాధాకృష్ణన్

మార్చి 20న బాధ్యతలు స్వీకరించనున్న కొత్త గవర్నర్

2

ములుగు | సంపుటి : 02 | సంచిక : 336 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 20 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# గులాబీలో గుబులు

## పార్లమెంట్ ఎన్నికల వేళ “బీఆర్ఎస్” పార్టీలో కలకలం

కేసీఆర్‌ను చుట్టుముడుతున్న సమస్యల వలయం

గులాబీలో “గుబులు పుట్టిస్తున్న” పార్టీ మార్పులు


అక్కడక్కడ చేరికలున్నా.. ఆదరణ కరువు

అంతకుమించి జనాల్లో అసంతృప్తి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భవిష్యత్..?

తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నరేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందడంతో పార్టీ శ్రేణుల్లో నిస్తేజం నెలకొంది. దీంతోపాటు బీఆర్ఎస్ పార్టీలోని మునిసిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లతోపాటు ఇతర ముఖ్య నేతలు ఇటు

మిగతా 2 లో






## నెమలిని వేట.. ఇద్దరు అరెస్ట్

### కలకలం సృష్టిస్తున్న ములుగు డీఎస్పీ తండ్రి పేరు

- గతంలో కూడా జింకను వేటాడిన కేసులో ప్రధాన నిందితుడు
- ఘటనలో వాడిన లైసెన్స్ గన్ ములుగు డీఎస్పీకి చెందినదిగా ఆరోపణలు

తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): జగిత్యాల జిల్లాలో నెమళ్ల వేట వెలుగులోకి వచ్చింది. తుపాకీతో నెమలిని వేటాడి చంపిన ఇద్దరిని పెగడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో ములుగు డీఎస్పీ తండ్రి ఉండడం కలకలం సృష్టిస్తుంది. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లికి చెందిన నలువాల సత్యనారాయణ(63), మల్యాల మండల కేంద్రానికి చెందిన జవ్వాజి రాజు (33) ఇద్దరు పెగడపల్లి మండలం దోమలకుంట శివారులో తుపాకీతో నెమలిని

మిగతా 2 లో



## రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు

గంటకు 30 కిమీ నుంచి 40 కిమీ వేగంతో విచనున్న గాలులు

ప్రకటన విడుదల చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్, మార్చి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎండాకాలంలో వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తారుగా కూడా వర్షాలు కురుస్తున్నాయి. ఇదే విధంగా మార్చి 20 బుధవారం మరింత ఎక్కువగా వర్షాలు కరిసే అవకాశం

మిగతా 2 లో

## వాతావరణంలోని మార్పులతో పంట

# నష్టపోతున్న రైతన్నలు

### పంట నష్ట నివారణ చర్యలకు అధికారులనాదేశించిన శాఖ మంత్రి

తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో.. వాతావరణంలో వస్తున్న మార్పుల వలన గత రెండు మూడు రోజులుగా అకాల వర్షాలు కురిసాయి. ఈ వర్షాల వలన రాష్ట్రంలో అక్కడక్కడా కొన్ని ప్రాంతాలలో పంట నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది. వచ్చే రెండు మూడు రోజులు కూడా ఆకాలవర్షాలు మోస్తారు నుండి వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణశాఖ సూచించింది.



ఈ నేపథ్యంలో రైతులందరు వచ్చే రెండు మూడు రోజులు తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా మంత్రి కోరడమైనది అదే విధంగా వ్యవసాయ ఉద్యాన, మార్కెటింగ్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు ఇవ్వవల్సిందిగా ఆదేశించడమైనదని తెలియజేసారు. ముఖ్యముగా మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యము గానీ, మిర్చి గానీ, మరే ఇతర పంట

మిగతా 2 లో

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



2

## IPL- 2024 క్రికెట్ పోటీల నిర్వహణకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్



2

## వాయిదా పడ్డ యూపిఎస్ ప్రిలిమ్స్

తిరిగి జూన్ 16న నిర్వహించనున్న పరీక్షలు




## లిక్కర్ స్కామ్ విచారిస్తోన్న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జడ్జి బదిలీ

అనూహ్యంగా బదిలీ ఐన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జడ్జి

నాగ్ పాల్ స్థానంలో జడ్జి కావేరి బవేజా నియామకం

న్యూ ఢిల్లీ, మార్చి 19 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఈ కేసును

మిగతా 2 లో



# గులాబీలో గుబులు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్, అటు బీజేపీలో చేరుతున్నారు. వీరిని సమన్వయంతో ఆపే నాయకుడు లేకపోవడం పార్టీలో వెలితి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అధికారం చేజారిన మూడు నెలల్లోనే బీఆర్ఎస్ నుంచి భారీగా నాయకులు భారీగా పార్టీ కండువాలు మారుస్తుండడంతో పార్టీ బలహీనమవుతున్నది. బీఆర్ఎస్ లో అక్కడక్కడా కొత్త చేరికలు ఉన్నా చెప్పుకోదగ్గ బలమైన కారణాలు కానస్తలేవు. పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీలో ఖాళీ అవుతున్నది వివిధ స్థాయి క్యాడర్. కార్యకర్తల నుండి మొదలు సిట్టింగ్ ఎంపీలు, జిల్లా అధ్యక్షులు, ఛైర్మెన్ లు, కార్పొరేటర్లు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ బాధ్యతా స్థాయిలో కూడా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలలో భారీగా చేరికలు జరిగాయి.. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. దింతో బీఆర్ఎస్ అధిష్టానానికి దిక్కు తోచని పరిస్థితి ఏర్పడినట్లు అవుతున్నదని తెలుస్తున్నది. దీనికి ప్రధానంగా కొద్ది రోజులలో పార్లమెంట్ ఎన్నికలు ఉండగా.. ఓ పక్క క్యాడర్ ఖాళీ అవుతుండడం.. మరోవైపు అధినేత కేసీఆర్ కుమార్తె కవిత అరెస్ట్ కావడం.. బీహార్ లో మొదలైన వ్యతిరేకత.. మరోవైపు ప్రధానంగా సొంత రాష్ట్రంలో ఉన్న ప్రజా వ్యతిరేకత.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా కుంగదీస్తూ వేదిస్తున్నాయి.

# రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. కొన్ని చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. మార్చి 20 బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, ఆదిలాబాద్, కొమురంబీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. గంటకు 30 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయవచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది వాతావరణ శాఖ. అలాగే గురువారం కూడా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారుగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. ఇండియన్ మెటీరియోలాజికల్ డిపార్ట్‌మెంట్ కూడా రేపు భారీగా వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్టు అంచనా వేసింది. దక్షిణ తెలంగాణ, యానాం సహా ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు రేపటి వరకు పడే అవకాశాలు ఉన్నట్టు పేర్కొంది.

# వాయిదా పడ్డ యూపిఎస్ ప్రిలిమ్స్

న్యూ ఢిల్లీ, మార్చి 19 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది ఎన్నికల కమిషన్. పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 19 నుంచి పోలింగ్ ప్రారంభమవుతుండగ, జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ చేపట్టనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ వాయిదా పడింది. దేశంలో లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ప్రిలిమ్స్ పరీక్ష తేదీల్లో మార్పులు చేశారు. ఇది వరకు మే 26, 2024న ప్రిలిమ్స్ ఉంటుందని యూపీఎస్సీ ప్రకటించింది. తాజాగా దాన్ని జూన్ 16, 2024కు వాయిదా వేసింది. అలాగే ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ పరీక్షను మే 26 నుంచి జూన్ 16కు వాయిదా చేసింది.

# లిక్కర్ స్కామ్ విచారిస్తోన్న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జడ్జి బదిలీ

మొదటి పేజీ తరువాయి

విచారిస్తోన్న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జడ్జి నాగ్ పాల్ అనూహ్యంగా బదిలీ అయ్యారు. నాగ్ పాల్ స్థానంలో జడ్జి కావేరి బవేజా నియామకమయ్యారు. దీంతో ఇక నుండి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసును జడ్జి కావేరి విచారించనున్నారు. నాగ్ పాల్‌తో పాటు ఢిల్లీ హైకోర్టు జ్యూడిషియల్ సర్వీసెస్‌లోని మరో 26 మంది జడ్జీలు సైతం ఇవాళ బదిలీ అయ్యారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవలే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో కవితను అదుపులోకి తీసుకున్న ఈడీ, ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరపర్చించింది. కవిత రిమాండ్‌పై వాదనలు విన్న జడ్జి నాగ్ పాల్.. ఆమెను ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగిస్తూ తీర్పు వెలువరించారు. కవిత అరెస్ట్ కావడం, ఆమెను వారంరోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగిస్తూ తీర్పు ఇచ్చిన మూడు రోజుల్లోనే జడ్జి నాగ్ పాల్ బదిలీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు కీలక దశలో ఉండగా ఇప్పటి వరకు ఈ కేసులో కీలక ఆదేశాలిచ్చిన జడ్జి నాగ్ పాల్ అనూహ్యంగా ట్రాన్స్‌ఫర్ కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిద్దిపేట, మార్చి 19 (తీన్మార్ న్యూస్): అకాల వర్షానికి నష్టపోయిన పంటకు ఎకరానికి రూ. 10 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అకాల వర్షం పడిన నేపథ్యంలో రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన వన శాఖ, విద్యుత్, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే హరీష్ రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ వడగండ్ల వర్ష ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పాడైన పంటల వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షానికి పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కూలిపోతే రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో రికార్డు చేపించి నష్ట పరిహారం అందే విధంగా కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ఆదేశించారు. అకాల వర్షానికి నష్ట పోయిన రైతులను, ఇండ్లు కూలిపోయిన వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థుల 2వ జాబితా విడుదల

### 2వ జాబితాలో తొమ్మిది మందికి దక్కిన చోటు

తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లలో గెలిచి తమ సత్తా చాటాలని చూస్తుంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ ఆచి తూచి అడుగులు వేస్తుంది. అభ్యర్థుల ప్రకటన ఆలస్యం అయినప్పటికి తొందరపడవద్దని దోరణిలో కాంగ్రెస్ ఉంది. కాగా రెండు రోజుల క్రితం ఆ పార్టీ సీడబ్ల్యూసీ మీటింగ్ పూర్తవ్వగా అభ్యర్థుల ఎన్నిక దాదాపు ఖరారు అయినట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే తెలంగాణలో ఇప్పటి వరకు నాలుగు పార్లమెంట్ స్థానలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఈ మంగళవారం మరో తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ మంగళవారం ప్రకటించ బోయే అభ్యర్థులు వీరే అందులో ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఓ సిట్టింగ్ ఎంపీ తో పాటుగా, ఎమ్మెల్యేకు కూడా చోటు దక్కినట్లు ఉంది. తొమ్మిది మంది కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఇదే

పెద్దపల్లి – గడ్డం వంశీ, హైదరాబాద్ – షానావాజ్ ‘
మల్కాజ్గిరి – సునీత మహేందర్ రెడ్డి,
ఆదిలాబాద్– డా.సుమలత,
సికింద్రాబాద్ – దానం నాగేందర్,
మెదక్ – నీలం మధు,
భువనగిరి – పైళ్ల శేఖర్ రెడ్డి,
చేవెళ్ల – రంజిత్ రెడ్డి,
వరంగల్ – పసునూరి దయాకర్,

# నెమలిని వేట.. ఇద్దరు అరెస్ట్





మొదటి పేజీ తరువాయి

కాల్చి చంపారు. నెమలిని కారులో తరలిస్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. వారి నుంచి కాల్చి చంపిన నెమలితోపాటు 0.22 అని రాసి ఉన్న తుపాకీ, 34 తూటలు, ఒక గొడ్డలి, %ఝా15 దీచీ% 8093 నెంబర్ గల కారును స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం, లైసెన్స్ లేకుండా తుపాకీతో ఫైరింగ్ చేయడంపై ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. వన్యప్రాణిని వేటాడిన ఇద్దరిని పట్టుకున్న పెగడపల్లి పోలీసులను జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు. ప్రస్తుతం నెమలిని వేటాడి పట్టుబడ్డ సత్యనారాయణ 2017లో భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జింకను వేటాడిన కేసులో ప్రధాన నిందితుడు. అప్పట్లో అరెస్ట్ అయి జైలు జీవితం గడిపిన తీరు అతడు మార్చుకోలేదు. తుపాకీతో వన్యప్రాణుల వేటాడటం అలవాటుగా మార్చుకున్న సత్యనారాయణ తన డ్రైవర్ తో కలిసి తాజాగా నెమలిని తుపాకీతో కాల్చి చంపాడని జగిత్యాల డీఎస్పీ తెలిపారు. సత్యనారాయణపై వన్యప్రాణుల సంరక్షణ చట్ట ప్రకారం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అయితే మార్చి 25లోపు లైసెన్స్ తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్ లో డిపాజిట్ చేయాలని పోలీసులు సూచించారు. తుపాకులు డిపాజిట్ చేయని వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. నెమలి వేట కేసులో డీఎస్పీ తండ్రి అరెస్టు అయ్యారు. ఈ ఘటనలో లైసెన్స్ గన్ డీఎస్పీకి చెందినదిగా తెలుస్తోంది..? దీంతో రుజువైతే ఆయనపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవని పోలీసులు అంటున్నారు. తన గన్ కుటుంబ సభ్యులు వినియోగించడంలో డీఎస్పీ నిర్లక్ష్యం కూడా ఉందన్న ఆరోపణలు లేకపోలేదు. ఈ ఘటనపై ములుగు డీఎస్పీ ఇంకా స్పందించలేదు.

# వాతావరణంలోని మార్పులతో పంట నష్టపోతున్న రైతన్నలు



మొదటి పేజీ తరువాయి

కానీ దెబ్బతినకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాల్సిందిగా మార్కెటింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా కల్లాల్లో గానీ, ఇతర ప్రాంతాలలో ఆరబోసిన ధాన్యము గానీ, ఇతర పంటలు గానీ, దెబ్బతినకుండా రైతులకు తగు సూచనలు ఇవ్వవల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా లో పలు మండలాల్లో వర్షం కురిసింది. ఆదిలాబాద్, గుడిహత్నూర్, బోథ్, నేరడిగొండ, ఇచ్చోడ, బజార్ హత్నూర్, తలమడుగు మండలాల్లో వర్షం కురిసింది. పలు చోట్ల గాలులతో కూడిన వాన కురియడంతో పంటలు నేలవాలి తీవ్ర నష్టం వాటిల్లింది. బజార్ హత్నూర్ 29.5 మీ మీ వర్షపాతం నమోదు కాగా.. తలమడుగులో 20.8 మీ.మీ. గుడి హత్నూర్ లో 19.3మీమీ, ఆదిలాబాద్ రూరల్ మండలం పిప్పల్ దరి లో 18.3 మీమీగా వర్షపాతం నమోదైంది. బజార్ హత్నూర్ మండలం గంగాపూర్ గ్రామంలో జొన్న పంట నేలకొరిగింది.



# IPL- 2024 క్రికెట్ పోటీల నిర్వహణకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

హైదరాబాద్ మార్చి 19 (తీన్మార్ న్యూస్): ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న 2024 IPL క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో డీసీపీలు, ఏసిపిలు మరియు సన్ రైజర్స్ టీమ్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ తరుణ్ జోషి ఐపీఎస్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మ్యాచ్ ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడంలో తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని ఐపీఎల్ నిర్వహణ బృందానికి సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ ట్రాఫిక్ మనోహర్, సోట్ %ఖఎఎశ్రీ% డీసీపీ నరసింహ రెడ్డి, ఏసిపి శ్రీధర్ రెడ్డి, ఏసిపి నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తొలగించబడిన ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

### సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లేఖ




తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య (ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ), మిషన్ భగీరథ పథకంలో తొలగించబడిన ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి మంగళవారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లేఖ రాశారు. ఈ రెండు పథకాల్లో తొలగించిన సిబ్బందిని గృహ నిర్మాణ లేదా ఇతర శాఖలలో నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రూరల్ వాటర్ సప్లయి ఔట్‌సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్స్ అండ్ జూనియర్ అసిస్టెంట్స్ అసోసియేషన్ ఇచ్చిన వినతిని జత చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ పథకంలో 2015 నుండి 662 మంది వర్క్ ఇన్స్‌స్పెక్టర్లను, అదేవిధంగా 47 మంది జూనియర్ అసిస్టెంట్స్ మొత్తం 719 మంది సిబ్బందిని పనులు పూర్తయిన వెంటనే తొలగించారని గుర్తు చేశారు. హఠాత్తుగా తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యావంతులైన 719 మంది సిబ్బంది కుటుంబాలు వీధుల పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో భారాసను గెలిపించాలి

### డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

### మాజీ మంత్రిని, భారాస ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ఎస్పీ



హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసి,భారీ మెజార్టీతో గెలిపించాలని భారాస నేత డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ కోరారు. మంగళవారం రాత్రి కర్నూలులో భారాస ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నాగర్ కర్నూలు లోక్ సభ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భారాసలో చేరడం పట్ల ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు హైదరాబాదులో మాజీ మంత్రి, భారాస సీనియర్ నాయకులు నాగం జనార్ధన్ రెడ్డిని కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

# తెలంగాణకు కొత్త గవర్నర్ గా సి.వి రాధాకృష్ణన్

తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా సి.వి రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. బుధవారం ఉదయం 11.15 గంటలకు రాజ్ భవన్ లో బాధ్యతలు స్వీకరించనున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధాకృష్ణన్ తో ప్రమాణం చేయించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రికి కొత్త గవర్నర్ సి.పి రాధాకృష్ణన్ హైదరాబాద్ కు రానున్నారు. రాష్ట్ర గవర్నర్ గా జారండ్ గవర్నర్ గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గానూ రాధాకృష్ణన్ కు అదనపు బాధ్యతలను అప్పగించారు. 1998, 1999 లోక్ సభ ఎన్నికలలో రాధాకృష్ణన్ కోయంబత్తూరు నుంచి ఎంపిగా గెలిచారు. తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. 2023 ఫిబ్రవరి 12 నుంచి జారండ్ గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ కోసం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. అదే విధంగా పుదుచ్చేది లెఫ్ట్‌నెంటర్ గవర్నర్ పదవికి కూడా రాజీనామాను సమర్పించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయబోతున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఆర్థికాభివృద్ధి అంకెల గారడీ!

సాధారణంగా ఆర్థిక సంబంధ అంశాలు రాజకీయాల్లో పెద్దగా ఆసక్తి కలిగించవు. ఆకర్షణీయమైన నినాదాలు మినహా ఆర్థిక వాస్తవాలు ఎన్నికల సమయంలో పెద్దగా ప్రభావం చూపించలేవు. 1971లో ఇందిరాగాంధీ 'గరీబీ హటావో' నినాదం ఆమెకు రాజకీయంగా లబ్ధి చేకూర్చింది. కానీ 2004లో 'భారత్ వెలిగిపోతుంది' ప్రచారం వాజపేయిని పరాజయం వైపు నెట్టివేసింది. స్వతంత్ర భారత దేశంలో ఓ ప్రధాని పనితీరు ఆధారంగా, అది కూడా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచి ప్రజల జీవితాలలో వెలుగులు కలిగించారని అభిప్రాయంతో డా. మన్మోహన్ సింగ్‌కు 2009 లో మాత్రమే పట్టం కట్టడం జరిగింది. తమ ప్రభుత్వ పనితీరు ఆధారంగా ఎన్నికల్లో గెలుపొందిన ప్రధాని మరెవ్వరు లేరని చెప్పవచ్చు. భావోద్వేగాలు కలిగించి, రాజకీయ ప్రత్యర్థులపై పెద్ద ఎత్తున మాటలదాడి జరుపుతూ తనదైన శైలిలో తిరుగులేని నేతగా ఎదిగిన మోడీ ప్రస్తుతం జరుగనున్న ఎన్నికల్లో దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచానని చెప్పకుండా వరుసగా మూడోసారి ఎన్నికయ్యేందుకు ప్రయ త్నం చేస్తున్నారు. 2014లో ప్రపంచంలో 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ను 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చానని, 2027 నాటికి 3వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చబోతున్నానని ప్రచారం చేస్తున్నారు. అంతేకాకుండా 2047 నాటికి భారత్ అగ్రరాజ్యంగా మారే విధంగా, ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు పరచనున్నట్లు కూడా ప్రకటిస్తున్నారు. మోడీ ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శలు సైతం ప్రధానంగా ఆర్థిక అంశాలపై ఉండటం గమనార్హం. ద్రవ్యోల్బణం పెరిగిపోయిందని, ఉపాధి అవకాశాలు సన్నగిల్లి పోతున్నాయని, ప్రజల ఆదాయం పడిపోతుందని, ఆర్థిక తారతమ్యాలు పెరుగుతున్నాయని విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే, అభివృద్ధిని వారు చూడలేక పోతున్నారంటూ ప్రధాని ఎదురు దాడికి దిగుతున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ ప్రభుత్వం చెబుతున్న గణాంకాలు నమ్మశక్యంగా లేవంటూ అనేక ఆధారాలు చూపడం విస్మయం కలిగిస్తోంది. ఆయన మోడీ ప్రభుత్వంలో 2014 నుండి సుమారు నాలుగేళ్లపాటు ప్రధాన ఆర్థిక సలహాదారునిగా పనిచేయడం గమనార్హం. అంటే మోడీ ప్రభుత్వం ఆర్థిక విధానాలను తొలుత తీర్చిదిద్దిన వారిలో కీలకమైన వ్యక్తిగా చెప్పవచ్చు. ఆయన ఒక సందర్భంగా మాట్లాడుతూ నేడు భారతదేశం చెప్పే గణాంకాలు అర్ధసత్యాలుగా ఉంటున్నాయని పేర్కొన్నారు. అంటే ప్రభుత్వం అంకెల గారడీ ద్వారా ఆర్థికరంగంలో ఏదో సాధించామని ప్రచారం చేస్తున్నట్లు భావించాల్సి వస్తుంది. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధి సాధిస్తున్న దేశంగా చూపిస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా జిడిపి గణాంకాలు ఒక మిస్టరీగా ఉన్నట్లు సుబ్రమణియన్ తెలిపారు.తొలి త్రైమాసికంలో జిడిపి వృద్ధి రేటును 7.8 శాతం నుంచి 8.2 శాతానికి, ద్వితీయ త్రైమాసికం వృద్ధి రేటును 7.6 శాతం నుంచి 8.1 శాతానికి పెంచుతూ జాతీయ గణాంకాల శాఖ (ఎన్ఎస్ఓ) సవరించడం మాయాస్పదంగా ఉన్నట్లు విస్మయం వ్యక్తం చేశారు. మన దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్నట్లు పలు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 3 శాతం మాత్రమే ఉన్న ట్లు చెబుతున్నారు. అయినప్పటికీ ఆర్థిక వ్యవస్థ ఏడున్నర శాతం వృద్ధి చెందుతున్నట్లు చెప్పడం విస్మయం కలిగిస్తోంది. కొద్దికాలం క్రితం గోల్డ్‌మన్ సాక్స్ విశ్లేషకుల విడుదల చేసిన నివేదిక సైతం భారత ఆర్థిక వ్యవస్థ గురించి ఆందోళనలు వ్యక్తం చేసింది. ముఖ్యంగా గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ రంగ బ్యాంకు ల అసురక్షిత రుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్నికల బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు ముందు ఎస్‌బిఐ దోషిగా నిలబడాల్సి రావడం గమనిస్తే వాటి పనితీరు పట్ల పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తమ ప్రభుత్వంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పన్ను రేట్లు పెరుగుతున్నట్లు ప్రధాని మోడీ నిత్యం చెబుతున్నారు. రక్షణ, రిటైల్, మీడియా రంగాలతో సహా పలు సున్నిత రంగాలలో సైతం విదేశీ పెట్టుబడులకు తలుపులు బార్ల తెరిచారు. తాజాగా విద్యుత్ వాహనాలను ప్రోత్సహించడం కోసం స్వదేశీ ఉత్పత్తిదారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా విదేశీ కంపెనీలకు సుంకాలలో భారీ రాయితీలు ప్రకటించారు. అయినప్పటికీ కూడా గత ఇటీవల కాలంలో విదేశీ పెట్టుబడులు, ప్రైవేట్ పెట్టుబడులు క్షీణిస్తూ వస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే అంశమే. చైనా నుండి పెట్టుబడులు పెద్ద ఎత్తున ఇతర దేశాలకు తరలిపోతున్న దశల్లో భారత్ ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయం కాగలదని ఆశించాము. అయితే, బంగ్లాదేశ్, థాయిలాండ్, వియాత్నం వంటి చిన్న దేశాలు ఈ విషయంలో భారత్ కు పోటీదారులుగా నిలబడటం విస్మయం కలిగిస్తోంది. మొదటి నుండి స్థిరమైన, పారదర్శకతతో కూడిన విధానాలు లేకపోవడమే భారత్‌లో పెట్టుబడులకు ప్రధాన సమస్యగా చాలాకాలంగా ఉంటూ వస్తోంది. రక్షణ పరంగానే కాకుండా ఆర్థికాభివృద్ధిలో సైతం నేడు భారత్ తో పాటు మొత్తం ప్రపంచానికి చైనా ఓ పెద్ద సవాల్ గా పరిణమించింది. రాబోవు 10 నుండి 20 ఏళ్లలో ప్రపంచ అవసరాలను గుర్తించి ముందుగానే సిద్ధపడటంలో చైనా ప్రణాళికవేత్తలు సిద్ధహస్తులు. తాజాగా ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి)కు తయారీ గమ్యస్థానంగా భారత్‌ను ప్రోత్సహించేందుకు గాను కొత్త ఇవి పాలసీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. భారత్ మాత్రమే కాకుండా, అమెరికా, ఇతర ఐరోపా దేశాలు సైతం ఇటువంటి విధానాలు రూపొందిస్తున్నాయి. అయితే, ఈ రంగంలో అవసరమైన ముడి వస్తువుల సరఫరాలో, ఖనిజాల విషయంలో నేడు ప్రపంచంలో చైనా ఆధిపత్యం వహిస్తున్నది. ప్రపంచానికి అవసరమైన లిథోనియమ్ నిల్వలలో సగంకు పైగా చైనా వద్దనే ఉన్నాయి.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి



నేరేడుచర్ల, మార్చి 19(తీన్మార్ న్యూస్): కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని నేరేడుచర్ల పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయం అరబండి భవన్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలు అలవరచుకొని, సొంత గ్రామంలోని పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి కూలి రేట్లు పెంపుతో మొదలైన ఆమె విప్లవ జీవితం 8 దశాబ్దాలుగా కొనసాగిందన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని దొరల దుర్మార్గాలకు, నైజాం రజాకార్ల ఆగడాలను ఎదుర్కొని, విప్లవోద్యమంలో తనదైన ముద్ర వేసుకున్న అలుపెరగని పోరాట యోధురాలుగా పేరొందినన్నారు. ఎర్రజెండానే శ్వాసగా, పోరాటమే ఆయుదంగా 1946 – 48 వరకు జరిగిన వీరోచిత రైతాంగ పోరాటంలో ఆమె కీలకపాత్ర పోషించారన్నారు. అనంతర కాలంలో 1978, 1983లో రెండు పర్యాయాలు తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకురాలిగా మహిళలను చైతన్య పరుస్తూ, ఆమె తుది శ్వాస విడిచే వరకు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా కొనసాగిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ఎర్రజెండా బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్, సిరికొండ శ్రీను, నీలా రామ్మూర్తి, కుంకు తిరుపతయ్య, పాతూరి శ్రీనివాస రావు, తాడోజు శ్రీను, అమరారపు భరత్, తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**– ఈ నెల 21తారీఖున కార్మికులు సమస్యల పరిస్కారం కోసం**

**– సీఐటీయూ జిల్లా నాయకులు యస్కే యాకుబ్ పిలుపు**



గరిడేపల్లి, మార్చి 19(తీన్మార్ న్యూస్): మంగళవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు జిపి కార్మికులు పెండింగ్ వేతనాలు క్లియర్ చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు యాకూబ్ మాట్లాడుతూ ఈనెల కార్మికుల నెలల తరబడి తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న వారి సమస్యలు ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన వారిని పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న హైదరాబాద్ వెళుతున్నట్లు యాకుబ్ తెలిపారు. చాలా గ్రామ పంచాయతీలలో మూడు నెలలు నాలుగు నెలలు ఒక గ్రామ పంచాయతీలో తొమ్మిది నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని ఈ పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, సత్యం, నాగరాజు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజెపి మాజీ అధ్యక్షుడు బాల్ రెడ్డి కి మాతృవియోగం

**– అంతిమయాత్రలో పాల్గొన్న పలువురు ప్రముఖులు**



రాజాపేట, మార్చి 19(తీన్మార్ న్యూస్): రాజపేట మండల బీజేపీ మాజీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి కి మాతృవియోగం చెందగా మంగళవారం ఆయన స్వగ్రామమైన జాల గ్రామంలో పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీను, మండల అధ్యక్షుడు దాచేపల్లి రాజు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు బూరుగు రాణి, నెమిలా మాజీ సర్పంచ్ మమతా రమేష్, మెండు భగవాన్ రెడ్డి, బూరుగు శేఖర్ రెడ్డి , తుమ్మల మురలీధర్ రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, భూక్య శ్రీను, జాల అధ్యక్షులు కర్రే ప్రవీణ్, పాల సంఘం చైర్మన్ గాండ్ల నర్సింగరావు, తునికి దశరథ, కమిటీ గారు కృష్ణ, పులి పంపుల మహేష్, రమేష్, భోగ శ్రీను, బోనగిరి శ్యాంసుందర్, రాజశేఖర్ రెడ్డి, బూర్గు శేఖర్ రెడ్డి, దయ్యాల కుమార్ స్వామి, మధు, నరేష్, వివిద గ్రామాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పరామర్శించి ఓదార్చారు.

## చెరుకు కోతలు పూర్తయ్యేంతవరకు పరిశ్రమను నడిపించాలి



ఆత్మకూర్, మార్చి 19(తీన్మార్ న్యూస్): చెరుకు కోతలు పూర్తయ్యేంత వరకు చెరుకు పరిశ్రమను నడిపించాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కృష్ణవేణి చెరుకు రైతు సంఘం మంగళవారం రోజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెరుకు రైతుల సంఘం అధ్యక్షులు రాజన్న మాట్లాడుతూ కృష్ణవేణి పరిశ్రమ పరిధిలోని చెరుకు పంటను పండించిన రైతులు సంబంధిత కోతలు ఇంకా పూర్తి కాలేదు చెరుకు పరిశ్రమ వారు ఈనెల 20 లోపు పూర్తి చేసుకోవాలని అనంతరం పరిశ్రమను మూసివేస్తామని తెలియజేయడం సరికాదని, చెరుకు కూతలు పూర్తయ్యే వరకు పరిశ్రమ నడిపించాలంటే డిమాండ్ చేస్తూ కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## రూ.2 లక్షల 25 వేల రూపాయల ఎల్ఓసి కాపీ అందజేసిన ఎమ్మెల్యే



ఆత్మకూర్, మార్చి 19(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం, ఆనంపల్లి వేదిక చెందిన విక్రమ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విక్రమ్ కి ఆసుపత్రి వైద్య పరీక్షలు నిమిత్తం ఆపరేషన్ నిమిత్తం మంగళవారం రోజు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధ్యతలకు రూ. 2 లక్షల 25వేల రూపాయల ఎల్ఓసి కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి



పెబ్బేరు, మార్చి 19(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని రాంపూర్ గ్రామ శివారులో పొలాల వద్ద పలువురు పేకాట ఆడుతున్నారని సమాచారంతో మంగళవారం పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఇందులో పేకాట ఆడుతుండగా, 8 మంది వ్యక్తు లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 9వేల760 నగదుతో పాటు, 6 బైకులు, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ తెలిపారు. నిషేధిత ఆటలు ఎవరు ఆడిన, కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అలాంటి వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కోరారు.

## ఆలయ ట్రస్టు సభ్యులను సన్మానించిన ఆడెపు రాజు బాలమణి దంపతులు



రాజాపేట, మార్చి 19(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మూర్తి ప్రతిష్ట ఉత్సవాల ముగింపు సందర్భంగా ట్రస్టు సభ్యులను రాజపేటకు చెందిన ప్రముఖ వ్యాపారి ఆడెపు రాజు బాలమణి పుణ్య దంపతులు చేనేతశాలతో సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, గొట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి, శ్రీనివాసరావు, ఇతర భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో విజేతలకు సన్మానం



నవీపేట్: మండల కేంద్రంలోని వసుధ పాఠశాల విద్యార్థులు జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించిన పసుల గౌతం మరియు సిల్వర్ మెడల్ సాధించిన కొర్వ శ్రీవాత్సలకు పాఠశాల ప్రిన్సిపల్ న్యాలకంటి శంకర్ మంగళవారం ప్రశంసా పత్రం మెడల్ తో పాటు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆడపిల్లలకు రక్షణ కరువైనందున ఆడపిల్లలు కచ్చితంగా కరాటే శిక్షణ తీసుకోవాలని సూచించారు. గోల్డ్ మెడల్ సాధించిన ఆరవ తరగతి విద్యార్థి గౌతమ్ జాతీయస్థాయిలో సైతం పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ పాఠశాల కరాటే టీచర్ బిందును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గంగా ప్రసాద్, ఉపాధ్యాయులు సుజాత, నీల తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన విజయవంతం






ఖమ్మం జిల్లా ప్రతినిధి, మార్చి 19(తీన్మార్ న్యూస్): నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల, వారి ఆదేశాల మేరకు అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్ అధికారి కమరతపు భానుచందర్ సూచనల ప్రకారం ప్రజ్వల యువజన సంఘం వారు మంగళవారం నాడు మధిర పాలిటెక్నికల్ కళాశాలలో ఓటు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మండలం తహాశీల్దార్ వెంకటేశ్వర్లు విచ్చేసి గతంలో ఓటుని నమోదు చేసుకోవాలంటే ఆఫీస్లు చుట్టూ చెరగాల్సిన అవసరం



ఉండేదని నేటి పరిజ్ఞానంతో ఫోన్లో యాప్ ద్వారా ఐదు నిమిషాల్లో మనం ఉన్న చోట నుండి ఆన్లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చని అలాగే జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో 18 సంవత్సరాల నిన్నటివారు ఓటరుగా నమోదు చేసుకొని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విజిల్ యాప్ ద్వారా మన చుట్టుపక్కల జరుగుతున్నటువంటి ఎలక్షన్ సంబంధించి ఎటువంటి ఫొటోస్ తీసి అప్లోడ్ చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని యువత విధంగా ముందుకెళ్లాలని ఎన్నికల్లో 18 సంవత్సరాలు అయినటువంటి అందరూ ఓటు నమోదు చేసుకున్న విధంగా అవగాహన కల్పించాలని మీ ద్వారా మీ ఇంటి చుట్టుపక్కల్లో గాని, మీ గ్రామాల్లో గాని, నమో చేసుకునే విధంగా ఆ నమోదు చేసుకున్న ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మధిర తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, మాధురి కళాశాల ప్రిన్సిపల్ ఎం.రాజ్ కుమార్, ఎం.రామస్వామి, యువతి యువకులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు

ఖమ్మం జిల్లా ప్రతినిధి, మార్చి 19(తీన్మార్ న్యూస్): నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల, వారి ఆదేశాల మేరకు అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్ అధికారి కమరతపు భానుచందర్ సూచనల మేరకు ప్రజ్వల యువజన సంఘం మంగళవారం నాడు మధిర పాలిటెక్నికల్ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నాలుగు రకాల గేమ్స్ కబట్టి, వాలీబాల్, టగ్గపర్ , షటిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మండల తహాశీల్దార్ వెంకటేశ్వర్లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.







యువతకి మానసిక వివాహం కొరకు క్రీడలు అనే ప్రధానంగా ఉండాలని, మనిషి ప్రశాంతతలో క్రీడలు కూడా ఒక భాగమని భారత ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవ్ చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు షీల్డ్ సర్టిఫికెట్లు అందజేశారు. యువత క్రమశిక్షణగా ఉంటేనే అన్ని రంగాల్లో ముందుకెళ్లగలమని ముఖ్యముగా నేరాలకు పాల్పడకుండా క్రమశిక్షణతో ఉండాలని ఎస్సై క్రెడాకారులను విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు మాతో స్నేహభావంతో ఉండాలని తెలిపారు. మహిళలకు కూడా అన్ని రంగాల్లో సగభాగం అని క్రీడల్లో కూడా ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎం ఆర్.లక్ష్మీ భార్గవి, ప్రజ్వల యువజన సంఘ అధ్యక్షులు చింతమాల మాధురి పాపయ్య, డిప్యూటీ తహాశీల్దార్ డేవిడ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రాజకుమార్, హెచ్ వో డి ఎం.మల్యాల రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ ఎం.వినోద్, కళాశాల కె.నారాయణ, స్టూడెంట్ అడ్వాజర్, బి.శ్రీనివాసరావు, ఏ.శోభ, అధ్యాపకులు, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.:




# నేరేడుచర్ల మండలానికి 50 కోట్ల రూపాయల నిధులు

**- మంజూరు చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి**

నేరేడుచర్ల, మార్చి 19(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండలంలోని వివిధ గ్రామీణ రహదారులకు మరియు మంచినీటి నివారణ కోసం వివిధ శాఖల ద్వారా 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామీణ రహదారులకు ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ శాఖ ద్వార నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు. మండలంలోని చిల్లపల్లి నుండి ముకుందపురం వరకు 20 కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరయ్యాయని అదేవిధంగా నేరేడుచర్ల నుండి దూపాడు రోడ్డుకు 2 కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరు చేశారని ఆయన అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల సిసి రోడ్డు పనులకు ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా 2 కోట్ల 30 లక్షలు రూపాయలు మంజూరయ్యాయని ఆయన అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు మంచినీటి కొరత నివారణకు డి ఎం ఎఫ్ టి నిధుల 82 లక్షల రూపాయలతో బోర్లు మరియు మోటార్లు పైపులైన్లకు మంజూరు చేశారని ఆయన అన్నారు. నేరేడుచర్ల మండల చరిత్రలో కనివిని ఎరుగని అభివృద్ధిని చేసింది ఒక ఉత్తంకుమార్ రెడ్డి మాత్రమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి కాకముందే 50 కోట్ల రూపాయల నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేసిన ఘనత ఒక ఉత్తంకుమార్ రెడ్డి దేనని ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందు



వరుసలో ఉంటుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలతో కోటలు కట్టారు గాని, అభివృద్ధిలో శూన్యం అని ఆయన ఎద్దేవ చేశారు. అభివృద్ధి అంటే ఉత్తమ్ ఉత్తమ్ అంటేనే అభివృద్ధి ఆయన హితవు పలికారు.

ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు , మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల జడ్పిటిసి రాపోలు నరసయ్య, చిల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ నీటి సంఘం చైర్మన్ పారుపల్లి సత్యనారాయణ, మండల నాయకులు కొనేటి జ్యోతి బాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ సైదులు, మత్స్య శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ డైరెక్టర్ తాల్ల సురేష్ రెడ్డి, మండల నాయకులు చింత మల్ల సైదులు, మేడారం గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట కృష్ణారావు, యూత్ లీడర్ నల్లమల రాకేష్, రోల వారి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు భారీ సోమన్న, మండల నాయకులు వీరమాచినేని కృష్ణయ్య, పల్లె భాస్కర్, నారాయణరెడ్డి, మండల నాయకులు భాస్కర్ రావు, కోన శ్రీనివాసు, కర్ణం రామ నర్సు, కర్ణ యాదగిరి, సుంకరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీలో తప్పని నీటి కష్టాలు

ఆత్మకూర్, మార్చి 19(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో కాలనీవాసులు తరతరాలుగా మారిన నీటి కష్టాలు మాత్రం తప్పడం లేదని అన్నారు. నీటి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన అధికారులు తక్షణమే నీటి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేయడం తో నిరసన విరమింప చేశారు.




# ఇసుక దందాలో నయా ట్రెండ్

**- ఎద్దుల బండ్లతో అక్రమ ఇసుక రవాణా**
**- ఆత్మకూర్ లో ఇసుక డంపుల పై అధికారుల ఉక్కుపాదం**
**- రంగంలోకి దిగిన పోలీస్, రెవెన్యూ**
**- 6 ఇసుక డంపులు సీజ్**
**- మండలంలో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు**
**- ఎస్ఐ నరేందర్ హెచ్చరిక జారీ**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 19(తీన్మార్ న్యూస్): జిల్లాలోని ఆత్మకూర్ మండలంలో అక్రమ ఇసుక దందాలో వ్యాపారులు ట్రెండ్ మార్చారు. ఒక్కపుడు అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్లును వాడే వారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో ఇసుక వ్యాపారులు ట్రెండ్ మార్చి ఎద్దుల బండ్లతో ఇసుక రవాణా చేస్తుంటే, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో, ఎద్దుల బండ్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతుంది. ప్రతి రోజు దాదాపు వందల సంఖ్యలో ఎద్దుల బండ్లు అక్రమ ఇసుక



రవాణాకు తెరలేపినట్లు సమాచారం. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం, అల్లిపూర్ గ్రామం ఊక చెట్టు వాగునుంచి ఒక్కో ఎద్దుల బండి అక్కడి స్థానికులకు రూ.250 చెల్లించి, ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం. ఊక చెట్టు వాగునుంచి ఎద్దుల బండ్ల తో ఆత్మకూర్ మండలంలోని పిన్నంచర్ల గ్రామ శివారుల్లో పదుల సంఖ్యలో డంపులు నిల్వ ఉంచడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. నిలువ ఉంచిన డంపులను అక్రమార్కులు రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా చుట్టు ప్రక్కల గ్రామలకు తరలించి లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని, పలువురు విమర్శిస్తున్నారు. అక్రమార్కులు అందరి దృష్టి మరలించి, లారీల్లో హైదరాబాద్ ప్రాంతానికి కూడా తరలిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా మరోసారి అక్రమ ఇసుక రవాణా, అదేవిదంగా అక్రమ ఇసుక డంపులు ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ నరేందర్ హెచ్చరించారు. అనంతరం ఆర్ఐ జయమ్మ 6 ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సీజ్ చేసిన ఇసుక దాదాపు 25 ట్రాక్టర్లు ఉన్నట్లు సమాచారం.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 19(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, అజ్జకొల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తెలుగు సత్యం, సింగల్ విండో డైరెక్టర్ నర్సింహులు,రాములు గౌడ్, జయచందర్, నారాయణ మరియు 35 మంది నాయకులు,





కార్యకర్తలు మరియు నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు గ్రామ, మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు అందరి బాధ్యత

**- నాబార్డ్ ప్రతినిధులు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 19(తీన్మార్ న్యూస్): జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం, చోల్లేరు గ్రామంలో అజీవా రైతు ఉత్పత్తిదారుల మహిళా సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మధుబాబు మరియు వారి బృందం నాబార్డు తెలంగాణ వారు సౌజన్యంతో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార సంరక్షణ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్లో అనుసంధానం వంటి అనేక అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఇందుల్లో భాగంగా అజీవ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి శిక్షణా కార్యక్రమంలో అనేక అంశాలపై శిక్షణఇచ్చారు. అంతే కాకుండా రైతు మహిళలకు భూసారపరీక్షలు చేయు విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుబాబు, సంఘాల బలోపేతం, వ్యవసాయ మెలుకువలు, పెట్టుబడి తగ్గించి అధికా లాభాలు రావడానికి కావలసిన యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ సందర్భంగా కేవలం 40 నిమిషాల సమయంలోనే ప్రధాన పోషకాలతో పాటు 11 సూక్ష్మ ధాతుకుల లభ్యతను పరీక్షించే భూసార





యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్పిఓ కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వినయ్ కుమార్ మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి నాబార్డ్ అనేక కేయక్రమాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఇందులో పాలవుత్పత్తి మరియు పాల ఉత్పత్తుల తయారీకి కావలసిన కార్యక్రమాలు రూపొందించామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు ముంగిటకు వచ్చి అమలు చేసే ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డా.మంగళ్దీప్ టూటీ వివిధ వరీ రకాలు, వాటి విశిష్టతలు, పంటలఅధిక దిగుబడికి మెళుకువలు మొదలైన అంశాలను వివరించారు. కూరగాయల సాగులో మెళుకువలు, రకాలు, యాజమాన్య పద్ధతులపై డా.చైతన్య వివరించారు. రైతు మహిళా సభ్యుల సందేహాలకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమం పీస్ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మయ్య, అజీవ డైరెక్టర్లు అరుణ, స్వరూప, మౌనిక, అనురాధ మరియు 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

టేక్మాల్, మార్చి 19(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండల కేంద్రంలో వివాహిత మహిళ కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. టేక్మాల్ ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం నారాయణఖేడ్ మండలం ఆకుల లింగపూర్ గ్రామానికి చెందిన పద్మ 29 ను టేక్మాల్ మండల కేంద్రానికి చెందిన చల్ల వీరేశం తో 12 సంవత్సరాల క్రితం ఘనంగా వివాహం జరిపించారు. వీరికి వివేక్ 8, వికాస్ 5 ఇద్దరూ కుమారులు కలరు.

పద్మ రెండు సంవత్సరాల నుండి కడుపు నొప్పితో బాధపడుతుండదని ఆస్పత్రిల చుట్టూ తిరిగిన తగ్గకపోవడంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి బాలప్ప, వీరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని ఎస్సై మురళి తెలిపారు.



## ఫ్రెండ్స్ హబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ఆత్మకూర్, మార్చి 19(తీన్మార్ న్యూస్): రంజాన్ పండుగ పర్వదినాన పురస్కరించుకొని వనపర్తి జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో నూర్ మజీద్ లో ఫ్రెండ్స్ హబ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సబ్ మేనేజ్మెంట్ ఏ.పవన్ కుమార్, మోహన్, వంశీ మహారాజ్, శ్రీకాంత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి లేబర్ ఆఫీసులో పోస్టులను భర్తీ చేయాలి



వనపర్తి టౌన్, మార్చి 19(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని లేబర్ ఆఫీసులో గల పోస్ట్ లను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజు అడిషనల్ కమిషనర్ ఆఫీసర్ కు వ్యతిపత్రం అందజేశారు. వనపర్తి జిల్లాకు సరిపడా అధికారులు లేక ప్రజల అవస్థలు పడుతున్నారని, అలాగే సర్వర్ రాక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణవే సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు

## వర్షాభావంతో తాగునీటి కొరత

- శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీ అక్రమ తరలింపు
- నిర్వహణ సమస్యలతో ప్రతిరోజూ వందలాది గ్రామాల్లో ఎద్దడి భగీరథ ఉద్యోగులకు
- రెండు నెలలపాటు సెలవులు రద్దు



హైదరాబాద్: రాష్ట్రంలో తాగునీటి కొరత ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పుడే తీవ్రరూపం దాల్చిన ఎండలు, ప్రాజెక్టుల నుంచి పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుల నుంచి అక్రమంగా నీటిని తరలించుకుపోతున్న నేపథ్యంలో సమస్య తీవ్రత మరింత పెరిగే ప్రమాదముంది. ఈ సంగతిని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే గుర్తించి అప్రమత్తత ప్రదర్శిస్తున్నా, ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి ఎద్దడి ఉత్పన్నం కానుందని అంచనాలు వెలువడుతున్నాయి. అలాగే ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ సమస్యలతో ప్రతిరోజూ వందలాది గ్రామాల్లో మంచినీటి సమస్య నెలకొన్నది. ఈనేథ్యంలో మిషన్ భగీరథ ప్రధాన నీటివనరుగా మారే పరిస్థితి ఉన్నట్టు అధికారులు అంటున్నారు. దాదాపు రూ. 38 వేల కోట్లతో పాత బీఆర్ఎస్ సర్కారు నిర్మించిన ప్రాజెక్టుకు చెందిక కీలకమైన ఇంట్రానెట్‌వర్క్ పనుల్లో జరిగిన నాణ్యతా లోపాల మూలంగా గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. అక్రమంగా 50 టీఎంసీల తరలింపు శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి తాగునీటి పేరుతో ఇతర అవసరాలకు ఏపీ వాడుకుంటున్నది. అలా అక్రమంగా దాదాపు 51 టీఎంసీల నీటిని తరలించినట్టు రాష్ట్ర సాగునీటి శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కి లేఖ రాయడమే ఇందుకు సాక్ష్యం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ రెండు ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటిమట్టాన్ని అలాగే కొనసాగించాలనీ, అందులో 11.769 టీఎంసీలు నిల్వ ఉంచాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో అత్యవసర తాగునీటి పరిస్థితులు ఏర్పడ్డాయనీ, ఈనేపథ్యంలో తెలంగాణకు సహకరించాలని కోరారు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న 15.231 టీఎంసీలను పూర్తిగా తెలంగాణకు కేటాయించాలని కేఆర్ఎంబీని కోరారు. సర్కారు, కేఆర్ఎంబీ చెర్మెన్‌కు రాసిన లేఖ ప్రకారం జురాలకు 0.4 టీఎంసీలు, రామనపాడు రిజర్వాయర్‌కు 0.208 టీఎంసీలు, శ్రీశైలం ప్రాజెక్టు(ఎల్లూరు రిజర్వాయర్)కు 1.765 టీఎంసీలు, పాలేరు రిజర్వాయర్‌కు 1.443 టీఎంసీలు, ఉదయ సముద్రం రిజర్వాయర్‌కు 0.35 టీఎంసీలు, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు 7.584 టీఎంసీలు, పెండ్లిపాక రిజర్వాయర్‌కు 0.0191 టీఎంసీలు అవసరమని లేఖలో తెలియజేశారు. ఇదిలావుండగా రాష్ట్రంలో ఇప్పటికే ఆయా జిల్లాల్లో తాగునీటి సమస్య ముందుకొచ్చింది.

## దేశంలో కుల, మత రాజకీయాలు చెల్లవు

### మతోన్మాద, అవినీతి పార్టీలను ఓడించండి



చేర్యాల: దేశంలో కులం, మతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలు చెల్లవని సీపీఐ(ఎం) కేంద్ర కమిటి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దున్నేవానికి భూమి కావాలని కమ్యూనిస్టు పార్టీ ప్రాణత్యాగాలు చేసిందని, అలాంటి పోరాటాలకు నిలయమైన భువనగిరి పార్లమెంటు స్థానంలో సీపీఐ(ఎం) పార్టీ పోటీ చేస్తుందన్నారు. మే 13వ తేదీ జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద శక్తులను, అవినీతికర పార్టీలను ఓడించి అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని గెలిపించి ప్రజా పోరాటాలను బలపరచాలని తెలిపారు. గ్రామ గ్రామాన కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని వాసవీగార్డెన్‌లో సోమవారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తల సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా చెరుపల్లి సీతారాములు, చుక్కరాములు హాజరయ్యారు. సీతారాములు మాటాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వేలకోట్ల రూపాయలు కార్పొరేట్ శక్తుల నుంచి అక్రమంగా పోగేసుకొని మళ్ళీ ఆ అవినీతి సొమ్ముతో గెలవాలని ప్రయత్నిస్తోందని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపిందన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా పేదలపై భారాలు వేస్తూ పేదలను మరింత పేదలుగా, ధనవంతులను మరింత ధనవంతులుగా మార్చారే తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. సిఏఏను అమలు చేయాలని కేంద్రం నిర్ణయించడంతో పౌరుల పౌరసత్వానికే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. చుక్క రాములు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను ముందుకు తీసుకు వస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా మళ్లీ దేశవ్యాప్తంగా రైతాంగం, కార్మిక వర్గం, వ్యవసాయ కూలీలు, పేదలు పెద్ద ఎత్తున పోరాడుతున్నారని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వమే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను రద్దుచేసి కేంద్రంలోని మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడుదారుల అడుగులకు మడుగులొత్తే విధంగా కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడు, మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు అడిగే రాజకీయాలను ఎదిరించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల, మద్దూరు మండలాల పార్టీ కార్యదర్సులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట్ట మండల ఇంచార్జ్ చొప్పరి రవికుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, బండ కింది అరుణ్ కుమార్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, నాలుగు మండలాల శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేరు గొప్ప.. ఊరు దిబ్బ..

- కంపుకొడుతున్న హైదరాబాద్ నగరం
- జీహెచ్ఎంసీకి ఆనుకుని ఉన్న రోడ్లపైనే కుప్పలు తెప్పలుగా వ్యర్థాలు
- దుర్వాసనతో రహదారులు, వీధులు
- తొలగించడంలో నిర్లక్ష్యంగా గ్రేటర్ సిబ్బంది, రాంకీ శివారు మున్సిపాల్టీల్లో రోడ్లపైనా ఇదే పరిస్థితి



సిటీ: హైదరాబాద్ మహానగరం అపరిశుభ్రతంగా మారింది. నగరంలోని పలు ప్రాంతాలు వీధులు, రోడ్లు చెత్తకుప్పలుగా మారడం, మురుగు నీటితో చుట్టుపక్కల కంపుకొడుతుండటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల మార్కెట్లు, పూల మార్కెట్లు, మూసీ పరివాహక ప్రాంతాలు, అంతర్గత రోడ్లు, నాలాలే కాకుండా ఫ్లైఓవర్ల కింది భాగం(పిల్లర్ల వద్ద)లో చెత్తాచెదారం పేరుకుపోయి కంపుకొడుతోంది. నగరంలో ప్రతిరోజూ వ్యర్థాల తొలగింపు సవ్యంగా జరగకపోవడం, కొందరు పౌరులు బాధ్యత లేకుండా రోడ్లపై చెత్త వేస్తుండటంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంగా మారుతోంది. శివారు మున్సిపాల్టీల్లోనూ రోడ్లపై ఇదే దుస్థితి నెలకొంది.

ఎప్పటికప్పుడూ చెత్త సేకరణ చేస్తున్నామని, నగరం క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తయారైందని, ఇతర మెట్రో నగరాలకు ఆదర్శంగా నిలిపామని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. అంబర్‌పేట, రామంతాపూర్, సికింద్రాబాద్, ముషీరాబాద్, రాంనగర్, వీఎస్టీ, కోఠి తదితర ప్రాంతాల్లో చెత్తాచెదారం, వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. కొన్ని ప్రాంతాల్లో కవర్లతోపాటు వ్యర్థాలను బస్తాల్లో తీసుకొచ్చి రోడ్లపైనే వేస్తున్నారు. వాటి నుంచి నీరు రోడ్లపైకి వచ్చి కంపుకొడుతోంది. గతంలో నగరంలో పెద్దపెద్ద చెత్తకుండీలుండేవి. స్థానికులు వాటిల్లో వ్యర్థాలను వేసేవారు. అయితే, వాటిని తొలగించిన అధికారులు చెత్త ఎక్కడ వేయాలో సరైన ప్రాంతాలను నిర్ధారించకపోవడం.. అందరూ చెత్త సేకరణ ఆటోల్లో వేయకపోవడంతో కొందరు స్థానికులు రోడ్లపై, పాత పాయింట్ల వద్దే చెత్తాచెదారం, వ్యర్థాలను పడేస్తున్నారు.

**ఆహ్లాదం వెనుక కంపు**

తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై నుంచి చూస్తే చుట్టుపక్కల ఎంతో అందంగా కనిపిస్తుంది. అప్పర్ ట్యాంక్ బండ్, ఆ చుట్టుపక్కల పార్కులు, సచివాలయం, జీహెచ్ఎంసీ కార్యాలయంతోపాటు అందమైన భవనాలు, సీనరీ ఎంతో బాగుంటాయి. కానీ ఒక్కసారి కింది భాగంలో పరిశీలిస్తే కంపుతో ముక్కుపుటలు అదిరిపోతాయి. ఒక్కసారిగా ఆనందం మటుమాయమవుతుంది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింది భాగంలో పెద్దఎత్తున చెత్తాచెదారం పేరుకుపోవడం ఓ దిక్కయితే, మరోదిక్కు నిరుపయోగంగా మారిన టాయిలెట్ కనిపిస్తుంది. అక్కడ టాయిలెట్ వాసనతోపాటు కుళ్లిపోయిన వ్యర్థాలుంటాయి. అధికారులు ఫ్లైఓవర్ కిందిభాగంలో అందంగా ఉండేందుకు గార్డెనింగ్ చేశారు. అయితే గార్డెనింగ్‌కు ట్యాంకర్ ద్వారా నీళ్లుకొడుతున్నా పారిశుధ్య అధికారులు చెత్తాచెదారాన్ని పట్టించుకోకపోవడంతో పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయాయి. వ్యర్థాల నుంచి మురుగునీరు బయటకు వచ్చి కంపుకొడుతోంది. మూడు నాలుగు రోజులుగా దుర్వాసన వస్తోంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా ఆ ప్రాంతం రాత్రి వేళల్లో అసాంఘీక శక్తులకు అడ్డాగా మారింది. పలువురు ఫ్లైఓవర్ కింద కూర్చొని మద్యంతోపాటు మాదక ద్రవ్యాలను సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.

## పశ్చిమబెంగాల్ నూతన డిజిపిగా సంజయ్ ముఖర్జీ




న్యూఢిల్లీ: ఐపిఎస్ అధికారి సంజయ్ ముఖర్జీని పశ్చిమ బెంగాల్ నూతన డిజిపిగా భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) మంగళవారం నియమించింది. పశ్చిమబెంగాల్ డిజిపి రాజీవ్ కుమార్ సహా ఏడు రాష్ట్రాల ఉన్నతాధికారులను ఎన్నికల సంఘం సోమవారం తొలగించిన సంగతి తెలిసిందే. రాజీవ్ కుమార్ బదిలీ అయిన కొన్ని గంటల అనంతరం పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వివేక్ సహాయ్ను నూతన డిజిపిగా నియమించింది. అయితే కొన్ని గంటల్లోనే ఎలక్షన్ కమిషన్ సంజయ్ ముఖర్జీని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. డిజిపిగా సంజయ్ ముఖర్జీ పేరును కమిషన్ ఆమోదించిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి పంపిన మెమోలో ఇసిఐ కార్యదర్శి పేర్కొన్నారు. ఈ ఆదేశాలకు కట్టుబడి ఉండాలని, సాయంత్రం 5.00 గంటలలోపు నియామకం చేపట్టాలని ఆదేశించారు. డిజిపిగా సీనియారిటీని అనుసరించి వివేక్ సహాయ్ను రాష్ట్ర ప్రభుత్వం నియమించినప్పటికీ.. లోక్సభ ఎన్నికలు ముగిసేనాటికి మే చివరి వారంలో ఆయన పదవీవిరమణ చేయనున్నారని ఇసిఐకి చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. దీంతో ఎన్నికల కమిషన్ ముఖర్జీని డిజిపిగా నియమించిందని అన్నారు. లోక్సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన కొన్ని రోజులకే రాష్ట్ర పోలీస్ శాఖలో మార్పులు చేపట్టడం గమనార్హం. రాజీవ్ కుమార్ మూడు నెలల క్రితమే డిజిపిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, రాష్ట్రంలోని 42 లోక్సభ స్థానాలకు ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి.

## కవితకు నేను బెయిల్ ఇప్పించగలను: కేఏ పాల్



అమరావతి: ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈరోజు ఎవరైనా బెయిల్ ఇప్పించగలరా? న్యాయంగా పోరాడితే నేను బెయిల్ ఇప్పించగలనని కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీబీఐ భయం ఉంటే ఐటీ సోదాల భయం ఉంటే ఎవరైనా తన వద్దకు రావొచ్చునన్నారు. తాను వారిని కాపాడుతానని వ్యాఖ్యానించారు. 'ఈరోజు కేసీఆర్ పూర్తిగా ఫినిష్ అయిపోలేదా? వందసార్లు.. వేయిసార్లు మార్పు చెందు కేసీఆర్, లేదంటే చిత్తుచిత్తుగా ఓడిస్తామని చెప్పలేదా? నువ్వు మారావా? పైగా నన్ను కొట్టించావ్ మే 2, 2022లో నీ కొడుకుతో అనిల్ రెడ్డితో సిరిసిల్లలో కొట్టించావ్. ఆ రోజే నిన్ను శపించాను. నువ్వు మసి అయిపోలేదా? ఇప్పుడైనా గుండె ఆగి చనిపోవా? కానీ వద్దు వరంగల్లో బాబు మోహన్కు మద్దతివ్వు నేను నిన్ను క్షమిస్తా.. అలాగే 12 లోక్ సీట్లలో గెలిపిస్తాను' అని వ్యాఖ్యానించారు. 1451 సినిమాల్లో నటించిన బాబుమోహన్ టీడీపీని కాళ్లతో తన్ని బీజేపీలో చేరి ఆ తర్వాత బీజేపీని కాళ్లతో తన్ని ప్రజాశాంతి పార్టీలో ఎందుకు చేరారో ఆలోచించాలన్నారు. బాబుమోహన్ హిస్టారిక్ యాక్టర్ అని, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని గుర్తు చేశారు.

## ఎన్నిసార్లు వాదించినా వాస్తవాలు మారవు.. చైనాకు భారత్ కౌంటర్




దిల్లీ: అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా మొండి వాదనలు మానడం లేదు. దక్షిణ టిబెట్ (జాంగ్నాన్) తమ భూభాగంలోనిదేనని ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝాంగ్ షియాంగాంగ్ ఇటీవల వ్యాఖ్యానించారు.

దీన్ని భారత్ తాజాగా తిప్పికొట్టింది. అరుణాచల్ తమ దేశంలో విడదీయరాని భాగమని, నిరాధార వాదనలను వల్లె వేయడం ద్వారా వాస్తవాలు మారిపోవని డ్రాగన్‌కు మరోసారి స్పష్టం చేసింది. అరుణాచల్‌ను చైనా 'జాంగ్నాన్'గా పేర్కొంటోంది.

"అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా రక్షణ శాఖ ప్రతినిధి చేసిన అసంబద్ధ వ్యాఖ్యలను గమనించాం. ఈ వ్యవహారంలో నిరాధార వాదనలను పునరావృతం చేయడం ద్వారా.. అవి వాస్తవాలుగా మారిపోవు. ఆ ప్రాంతం ఎల్లప్పుడూ మా దేశంలో అంతర్భాగం. మా అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారు" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఓ ప్రకటన విడుదల చేశారు.

చైనా- భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ప్రారంభించారు. అయితే.. అది తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు.. సరిహద్దు వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని బీజింగ్ ఇటీవల నోరుపారేసుకుంది. డ్రాగన్ సైన్యం సైతం ఇదే విధమైన వ్యాఖ్యలు చేసింది. రెండు సందర్భాల్లోనూ భారత విదేశాంగ శాఖ దీటుగా బదులిచ్చింది.

## స్టార్టప్ మహాకుంభ్ షురూ : స్టార్టప్ హబ్‌గా భారత్ ఎదగాలని ఆకాంక్ష

భారత స్టార్టప్‌ల సదస్సు స్టార్టప్ మహాకుంభ్ తొలి రోజు పరిశ్రమ దిగ్గజాల మార్గదర్శకాలు, అర్ధవంతమైన సెషన్స్‌తో స్ఫూర్తిమంతంగా సాగింది. మూడు రోజుల పాటు జరిగే స్టార్టప్ మహాకుంభ్ వికసిత్ భారత్ లక్ష్యం సాకారం దిశగా స్టార్టప్‌ల పాత్రపై ప్యానెల్ డిస్కషన్‌తో ఈ సదస్సు ఆరంభమైంది. భారత స్టార్టప్‌లు నిర్వహించాల్సిన కీలక పాత్రపై సుదీర్ఘంగా ఈ చర్చా వేదికలో మంతనాలు సాగించారు.

భారత స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు స్టార్టప్ మహాకుంభ్ లాంచ్‌ప్యాడ్‌లా వ్యవహరిస్తుందని నిపుణులు పేర్కొన్నారు. ప్లీనరీ ప్రారంభ సెషన్‌లో నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, డీపీఐఐటీ కార్యదర్శి రాజీవ్ కుమార్ సింగ్, డీపీఐఐటీ సంయుక్త కార్యదర్శి సంజీవ్, డిజిటల్ ఇండియా ఫౌండేషన్ చీఫ్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. భారత స్టార్టప్‌లకు వృద్ధి అవకాశాలు అపారంగా ఉన్నాయని, ఇందులో ఉపాధి కల్పన కీలకమైన భాగమని అమితాబ్ కాంత్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే ప్రముఖ స్టార్టప్ దేశంగా భారత్ ఆవిర్భవించాలనే ఆకాంక్షతో ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు. భారత స్టార్టప్స్ పరోక్షంగా కోటి ఉద్యోగాలు సృష్టించాయని చెప్పారు. స్టార్టప్ మహాకుంభ్



సదస్సును అసోచాం, నాస్కామ్, బూట్‌స్ట్రాప్ ఇంక్యుబేషన్, టై, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ఐవీసీఏ, డీపీఐఐటీ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. లెన్స్‌కార్ట్ సీఈవో పీయూష్ బన్సల్, జొమాటో సీఈవోలు సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు.

# పాలమూరుకు బ్రేక్!



హైదరాబాద్: పాలమూరు బిడ్డల దశాబ్దాల కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి అనుమతుల ప్రక్రియకు బ్రేక్ పడింది. ట్రిబ్యునల్ అవార్డు తేలేవరకు పీఆర్ఎల్ఐఎస్ డీపీఆర్‌ను పరిశీలించలేమని కేంద్ర జల్‌శక్తిశాఖ తేల్చిచెప్పింది. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదాను ఇవ్వాలని, ప్రాజెక్టుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు జనవరి 4న సీఎం రేవంత్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. అయితే సీఎం చేసిన వినతి, ప్రస్తుత పరిస్థితి, కేంద్ర జల్‌శక్తిశాఖ తీసుకున్న నిర్ణయాలు, తదిత వివరాలను ఇవ్వాలని సీనియర్ జర్నలిస్ట్, సమాచారహక్కు చట్టం కార్యకర్త ఇనుగంటి రవికుమార్ ఆర్టీఐ ద్వారా కోరారు. అందుకు కేంద్ర జల్‌శక్తిశాఖ తాజాగా సమాధానమిచ్చింది. తెలంగాణ సీఎం చేసిన వినతిపై జనవరి 29నే సీడబ్ల్యూసీ సమాధానమిచ్చిందని, అందుకు సంబంధించిన ఫైనల్ రిట్కప్లై కాపీతమ వద్ద అందుబాటులో లేదని వెల్లడించింది. అదేవిధంగా పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించిన డీపీఆర్‌ను సీడబ్ల్యూసీ అనుమతుల కోసం 2022 సెప్టెంబర్13న సమర్పించారని కేంద్ర జల్‌శక్తిశాఖ వెల్లడించింది. అయితే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కృష్ణా జలాలపై ఆధారపడి ఉన్నదని, అదే సమయంలో ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాలను, ఏపీ, తెలంగాణ మధ్య పునఃపంపిణీ చేయాలని 2023 అక్టోబర్ 6న కేంద్ర జల్‌శక్తిశాఖ నూతన మార్గదర్శకాలను జారీ చేసిందని గుర్తుచేసింది. నూతన టీవోఆర్ ప్రకారం కృష్ణాజలాల పంపిణీ ట్రిబ్యునల్‌లో విచారణ అంశంగా ఉన్నదని వివరించింది. ప్రస్తుతం సబ్ జ్యుడీస్‌గా ఉన్న నేపథ్యంలో ట్రిబ్యునల్ తుది అవార్డు వచ్చే వరకు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను పరిశీలించలేమని తేల్చిచెప్పింది. అదేవిధంగా ఈ ప్రాజెక్టును ప్రస్తుతం పీఎంకేఎస్‌వై (ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన), సత్వర సాగునీటి ప్రయోజిత కార్యక్రమం (ఏఐబీపీ) కింద చేర్చాలని చూస్తున్నట్టు సమాధానమిచ్చింది. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం 34వ ఈఏసీ సమావేశం నుంచే తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. ఈఏసీ సభ్యులు సందేహాలను లేవనెత్తుతూ, నివేదికలను కోరుతూ వాయిదా వేశారు. ఒక దశలో ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతుల మంజూరును సైతం తిరస్కరిస్తూ ప్రాజెక్టు ప్రతిపాదనలను పక్కనపెట్టారు. అయినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొక్కవోని దీక్షతో ఈఏసీ కోరిన డాటాను అందించింది. 48వ సమావేశంలో పాలమూరు ప్రాజెక్టు ప్రతిపాదనలపై సుదీర్ఘ చర్చ కొనసాగింది. 49వ ఈఏసీలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించింది.

ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను బలంగా నొక్కిచెప్పింది. ప్రాజెక్టుకు త్వరితగతిన పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని, కరువు పీడిత ప్రాంతాల దాహార్తిని తీర్చాలని విజ్ఞప్తి చేసింది. ప్రాజెక్టు పర్యావరణ ప్రభావ అంచనాల నివేదికలు పరిశీలించిన ఎక్స్‌పర్ట్ అప్రయిజల్ కమిటీ (ఈఏసీ) ప్రాజెక్టుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పర్యావరణ అనుమతులు ఇవ్వొచ్చని సంబంధిత మంత్రిత్వశాఖకు 2023 ఆగస్టు 10న సిఫారసు చేసింది. నాటి నుంచి ఆ దస్త్రం కేంద్రం వద్ద పెండింగ్‌లోనే ఉన్నది. అయితే, ఈ ప్రాజెక్టు పనులపై ఏపీలోని కడప జిల్లాకు చెందిన పలువురు ఎన్జీటీని ఆశ్రయించడం, విచారణ చేపట్టిన ఎన్జీటీ ఒక్క పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపైనే దాదాపు రూ.600 కోట్ల జరిమాన విధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కేంద్ర పర్యావరణశాఖ దీన్నే సాకుగా చూపి ఈసీ మంజూరుకు మోకా లడ్డుతున్నది. ఎన్జీటీ విధించిన జరిమాన నిధుల వినియోగానికి ప్రత్యేక కమిటీని నియమించింది. ప్రాజెక్టు వల్ల ఎక్కడెక్కడ నష్టం వాటిల్లింది? జరిమాన నిధులను ఎక్కడెక్కడ ఎంత ఖర్చు చేయాలి? అన్న దానిపై నివేదించాలని ఆ కమిటీ మార్గదర్శకాలను జారీ చేసినట్టు సమాచారం. ఆ నివేదిక అనంతరమే ఈసీ మంజూరు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తున్నది. తాజాగా సబ్ జ్యుడీస్ అంశాన్ని కూడా మరో కారణంగా చూపటం గమనార్హం. ప్రస్తుత సర్కారు అనుమతుల కోసం వినతిపత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నది తప్ప ఇప్పటివరకు ఆ దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టలేదని తెలుస్తున్నది.

# సీపీఎస్ రద్దుపై రాజకీయ పార్టీల వైఖరి ఏంటి?

**– ఏఐఎస్ టీఎఫ్ జాతీయ అధ్యక్షులు ఇంద్రశేఖర్ మిశ్రా**




హైదరాబాద్: ఉద్యోగుల పెన్షన్ బడ్జెట్ పెరుగుతున్నదన్న సాకు చూపించి 2004 నుంచి ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమని ఆల్ ఇండియా సెకెండరీ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ టీఎఫ్) జాతీయ అధ్యక్షులు ఇంద్రశేఖర్ మిశ్రా విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ కాచిగూడలోని ఎస్టీయూ భవన్‌లో ఏఐఎస్ టీఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మిశ్రా మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ఐదు సంవత్సరాల పదవీ కాలానికే పెన్షన్ పొందుతుండగా, మూడు దశాబ్దాలకుపైగా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వ కార్యక్రమాలను విజయ వంతం చేసిన ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని అమలు చేయడం సరి కాదని అభిప్రాయపడ్డారు. దేశంలో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు సీపీఎస్ రద్దుపై తమ వైఖరిని మ్యానిఫెస్టోలో తెలపాలని డిమాండ్ చేశారు. కొఠారి కమిషన్ సిఫారసుల మేరకు కేంద్ర బడ్జెట్‌లో ఆరు శాతం, రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేంద్ర బడ్జెట్‌లో 3 శాతం, రాష్ట్ర బడ్జెట్ లో 11 శాతం మించడం లేదని విమర్శించారు. అనేక దేశాలు విద్యారంగానికి ప్రాధాన్యతనివ్వడం ద్వారా అభివృద్ధి చెందాయని ఆయన తెలిపారు. ఆదాయ పన్ను పరిమితిని రూ.8 లక్షల వరకు పెంచాలనీ, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి నిదుల కేటాయింపు పెంచాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహారెడ్డి, సెక్రటరీ జనరల్ సదానందం గౌడ్, ఆర్థిక కార్యదర్శి జోసఫ్ సుధీర్ బాబు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ అన్సారీ, తెలంగాణ ఎస్టీయూ అధ్యక్షులు యం.పర్వత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయి శ్రీనివాస్, ఎం.రఘునాథ రెడ్డి, వివిధ రాష్ట్రాల నుంచి కార్యవర్గ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# మతోన్మాద, అవినీతి బీజేపీని చిత్తుగా ఓడించాలి

**కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ**




కల్వకుర్తి: మతోన్మాద, అవినీతి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో ఆదివారం జరిగిన సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రాష్ట్రంలో ఏదో ఒక రూపంలో అలజడి సృష్టించి ప్రజల మధ్య అశాంతి కలిగిస్తూ లబ్ది పొందేందుకు చూస్తున్నారని అన్నారు. పదేండ్ల నరేంద్ర మోడీ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఒరిగింది ఏమీలేదని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఏ ప్రభుత్వం కూడా మనం తినే ఆహారంపై టాక్స్ విధించలేదని, నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చిన్నపిల్లలు తాగే పాలు, బ్రెడ్ లాంటి వస్తువుల పైనా జీఎస్టీ విధించి ప్రజల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ ప్రజాధనాన్ని దోచి పెట్టారన్నారు. ఇన్ని సమస్యల నడుమ మోడీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఎన్నికల సమయంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించినంత మాత్రాన ప్రజలు ఆయనకు ఓటు వేస్తారనుకుంటే పొరపాటేనని తెలిపారు. ఎన్నికల బాండ్ల పేరుతో బీజేపీ అవినీతి అక్రమాలకు పాల్పడిందని చెప్పారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను సైతం కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, ఆర్ శ్రీనివాసులు, ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, బాల్ రెడ్డి, బాలస్వామి నరసింహ ఈశ్వర్, శంకర్, మల్లేష్, దశరథం, అశోక్, శివ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లి అడవుల్లో మంటలు



కేసముద్రం: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామ సమీపంలోని అడవిలో శనివారం రాత్రి మంటలు ఎగిసిపడ్డాయి. కాట్రపల్లి గ్రామం నుంచి నెక్కొండ నాగారం వెళ్లే దారికి ఇరువైపులా ఉన్న ఫారెస్టు భూమిలో అధికారులు కొన్నేండ్ల క్రితం జామాయిల్ మొక్కలు నాటారు. అయితే వేసవి రావడం, జామాయిల్ చెట్లకు ఉన్న ఆకులు పూర్తిగా రాలిపోయాయి. ప్రమాదవశాత్తు వాటికి నిప్పంటుకొని మంటలు వ్యాపించాయి. దీంతో జామాయిల్ చెట్లు స్వల్పంగా కాలిపోయాయి. దాదాపు 10 ఎకరాల వరకు చెట్లు కాలిపోయినట్టు స్థానికులు తెలిపారు.

# కడుపు మండి పంటకు నిప్పు.. సాగునీరు లేక ఎండిన వరి పొలానికి మంటపెట్టిన రైతు

**15 రోజులు నీళ్లు పెడితే పంట చేతికొచ్చేది**

**కాంగ్రెస్ సర్కార్ తీరుపై మండిపడ్డ రైతు సైదులు**



మిర్యాలగూడ : లక్షలు వెచ్చించి పంట సాగు చేస్తే.. నీళ్లు లేక చేతికందాల్సిన పంట ఎండిపోయింది. కాంగ్రెస్ సర్కార్ తీరుకు కడుపు మండిన రైతు ఎండిన పొలానికి మంట పెట్టాడు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన రైతు మల్లెబోయిన సైదులు ఐదెకరాల్లో వరి సాగు చేశాడు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో ముల్కలకాల్వ మేజర్ కాల్వ కింద బోరునీటి ఆధారంతో వరిసాగు చేశాడు. పంట పొట్టదశకు వచ్చే వరకు నీరు పారింది. పొట్ట దశలో బోర్లలో నీరు లేకపోవడంతో పొలం పూర్తిగా ఎండిపోవడంతో ఆదివారం ఆయన పంటకు నిప్పు పెట్టాడు. ఇటీవల ఖమ్మం జిల్లాకు నీరు వదిలిన సమయంలో మేజర్ కాల్వలకు నీరు వదిలి ఉంటే పంట చేతికి వచ్చేదని రైతు సైదులు ఆవేదన వ్యక్తం చేశాడు. ఐదెకరాల పొలం సాగుకు రూ.1.25 లక్షల పెట్టుబడి పెట్టినట్టు వాపోయాడు. 15 రోజులపాటు నీరు పారినట్లయితే పంట చేతికి వచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగర్ కాల్వకు నీరు వదలకపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్టు తెలిపాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

# నియామకాలు నిలిచేనా?.. ఎన్నికల కోడ్‌తో గురుకుల పోస్టింగ్స్‌పై సందిగ్ధత

**అలాట్‌మెంట్ ఆర్డర్స్ రద్దవుతాయని ప్రచారం**

**అలాంటి భయం అవసరంలేదన్న నిపుణులు**

**ట్రిబ్ నుంచి స్పష్టత కోసం ఎదురుచూపులు**

**అడ్‌హాక్ పద్ధతిలో పోస్టింగ్స్ ఇవ్వడమే మార్గం?**



హైదరాబాద్: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఇటీవల అలాట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న గురుకుల అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చే అంశంపై ఇప్పుడు సందిగ్ధత నెలకొన్నది. ఒకవేళ ఎన్నికల కోడ్ ముగిసేవరకూ పోస్టింగ్‌లు ఇవ్వకపోయినా, ప్రత్యేక అనుమతులు తీసుకోకపోయినా సర్వీస్‌రూల్స్ ప్రకారం.. సదరు అభ్యర్థుల అలాట్‌మెంట్ ఆర్డర్లు రద్దయ్యే అవకాశం ఉన్నదని విస్తృతంగా ప్రచారం జరుగుతుండటంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే పలువురు నిపుణులు మాత్రం ఇలాంటి భయాలను కొట్టిపారేస్తున్నారు. 60 రోజుల నిబంధన అనేది పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చిన తేదీ నుంచి మాత్రమే వర్తిస్తాయని చెప్తున్నారు. అయితే అడ్‌హాక్ పద్ధతిలో పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చే అవకాశం ఉన్నదని మరోవైపు ఇంకొందరు వివరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో తొమ్మిది క్యాటగిరీల్లో మొత్తంగా 9,210 పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టిన తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) ఇటీవల అందులో 8,708 పోస్టులకు ఫలితాలు ప్రకటించింది. ఇందులో 8,304 మంది అభ్యర్థులను గురుకులాలు అందజేసిన ఇండెంట్ల ప్రకారం ఆయా సొసైటీలకు అలాట్ చేసింది. డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ, పీడీ, లైబ్రేరియన్ క్యాటగిరీల్లో ఎంపికైన అభ్యర్థులను సొసైటీలకు కేటాయిస్తూ అలాట్‌మెంట్ ఆర్డర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గత నెల 15న, ఈ నెల 4న రెండు దఫాలుగా ఎల్బీ స్టేడియం వేదికగా అందజేసింది. అలాట్‌మెంట్ ఆర్డర్లు అందుకున్న అభ్యర్థులు తమకు కేటాయించిన సొసైటీల్లో రిపోర్టు చేయాల్సి ఉన్నది. సదరు అభ్యర్థులకు ఆయా సొసైటీలు మరోసారి కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాల్సి ఉన్నది. అయితే ఎన్నికల కోడ్ రావడంతో పోస్టింగ్‌లు ఇస్తారా? ఇవ్వరా? అన్న అంశంపై సందిగ్ధత నెలకొన్నది. ఒకవేళ 60 రోజుల్లోగా పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వకుంటే అలాట్‌మెంట్ ఆర్డర్స్ రద్దవుతాయనే ప్రచారం అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నది. ఇప్పటికే అలాట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చి నెల దాటిందని, మరో నెల గడువు మాత్రమే ఉన్నదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఎన్నికల కోడ్ దాదాపు 80 రోజులపాటు అమలులో ఉంటుంది. అయితే, అలాట్‌మెంట్ ఆర్డర్ 60 రోజుల్లో రద్దు కాదని, ఆ నిబంధన పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చినప్పటి నుంచి మాత్రమే వర్తిస్తుందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై ట్రిబ్ స్పష్టతనివ్వకపోవడంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది.

# కడగండ్లు మిగిల్చిన వడగండ్లు

**– కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాల్లో పంటకు నష్టం**

**– పరిశీలించిన అధికారులు, ఎమ్మెల్యేలు**



కామారెడ్డి/బోధన్/భిక్కనూర్: అకాల వర్షం రైతన్నలను అతలాకుతలం చేసింది. వడగండ్లు కురిసి వారికి కడగండ్లు మిగిల్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వడగండ్ల వర్షంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల ధాటికి వరి పైరు నేలకొరగగా, వడ్లు రాలిపోయాయి. పంట చేతికి వస్తున్న దశలో కురిసిన అకాల వర్షం తీవ్రంగా నష్టపరిచిందని రైతులు వాపోతున్నారు. వరితో పాటు మొక్కజొన్న, జొన్న, మామిడికి తీవ్ర నష్టం కలిగింది. కాగా పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. అయితే పలు చోట్ల అధికారులు, ఎమ్మెల్యేలు పత్తా లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 24 మండలాలు ఉండగా 15 మండలాల్లో భారీ ఎత్తున పంట నష్టం జరిగినట్టు జిల్లా వ్యవసాయ విస్తీర్ణ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు.

15 మండలాల్లో 130 గ్రామాల్లో 14,553 మంది రైతులకు చెందిన 20,071 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. వరి, మొక్కజొన్న, గోధుమ, జొన్న, వేరుశనగ, పెసర తదితర పంటలు వేయగా 33 శాతం పంటలు దెబ్బతిన్నాయన్నారు. కామారెడ్డి మండలం కొట్టాలపల్లి గ్రామంలో 250 ఎకరాల్లో ఉల్లిగడ్డ, వరి, మొక్కజొన్న, పెసర, మినుము, మామిడి తోటలు, కూరగాయలు.. తదితర పంటలు 90 శాతం వరకు నష్టపోయాయి. కామారెడ్డి రూరల్ మండలంతో పాటు భిక్కనూర్, దోమకొండ మండలాల్లో నేలవాటిన పంటలను కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, మాజీ విప్ గంపగోవర్ధన్, అధికారులు, నాయకులు పరిశీలించారు. బాన్సువాడలో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. బోధన్, సాలూర, ఎడపల్లి మండలాల్లో దెబ్బతిన్న వరి పంటను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయాధికారులు పరిశీలించారు.

రైతులు అధైర్య పడొద్దని, పంట నష్టం వివరాలు సేకరించి నివేదిక సమర్పించిన తర్వాత ప్రభుత్వం సాయం చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం తీరుతో రైతుల పంటలకు బీమా లేకుండా పోయిందని, దాంతో రైతులు నష్టపోతున్నట్టు తెలిపారు. సహకార సంఘాలను నిర్వీర్యం చేసి ఇన్సూరెన్స్ లేకుండా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పునరుద్ధరించి పంటలకు బీమా సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బిచ్కుంద మండలంలో వరితో పాటు మొక్కజొన్న, మామిడికి తీవ్ర నష్టం వాటిల్లింది. అయినా అధికారులు, పాలకులు ఎవరూ వచ్చి పరిశీలించలేదని, నష్టం అంచనా వేయలేదని రైతులు వాపోతున్నారు.

# బచ్చన్నపేట గోపాల్ నగర్‌లో గుడిసెల కూల్చివేత దుర్మార్గమైన చర్య

**పారా మిలటరీ ద్వారా నాయకులపై భౌతిక దాడి, అక్రమ కేసులను ఖండించండి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

హైదరాబాద్: నిలువ నీడలేని పేదలు సర్వే నెంబర్ 174 లో ఉన్న ప్రభుత్వం భూమిలో గుడిసెలు వేసుకున్న వారిపై పార మిలటరీ ద్వారా దాడి చేయించడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖండించింది. ఈ మేరకు ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్. వెంకట్ రాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుడిసెవాసులు, నాయకులపై భౌతిక దాడికి పాల్పడిన పారా మిలటరీ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు జనగామ జిల్లా బచ్చన్నపేట గోపాల్ నగర్‌లో సర్వే నెంబర్ 174లో ఉన్న ప్రభుత్వ భూమిపై నిలువ నీడలేని పేదలు గుడిసెలు వేసుకుని నివాసం గత కొంతకాలంగా ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారామిలటరీని ఉపయోగించి పేదలు వేసుకున్న గుడిసెలను దౌర్జన్యంగా కూల్చింది. అడ్డువచ్చిన నాయకులను కార్యకర్తలపై పిడి గుద్దులు గుద్దుతూ భౌతిక దాడికి పాల్పడింది. అడ్డొచ్చిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్‌తో పాటు మరో ఏడు మందిని ఈడ్చుకుంటూ లాక్కెళ్లి నర్మెట్ట పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది అని వారు తెలిపారు. తక్షణమే అరెస్టు చేసిన నాయకులను కార్యకర్తలను ఎలాంటి కేసులు లేకుండా భేషరతుగా విడుదల చేయాలని కోరారు. గుడివాసులు నష్టపోయిన వస్తువులకు జిల్లా కలెక్టర్ నష్టపరిహారం చెల్లించాలనీ, గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల జాగా ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాధితుల ఖాతాల్లోకి 'సైబర్ క్రైమ్' డబ్బు

**కేసులు నమోదైనా,కాకపోయినా పొందొచ్చు**
**తాజాగా బాధితుల ఖాతాల్లోకి రూ.2.19 కోట్లు**
**లోక్ అదాలత్‌లో 546 మంది బాధితులకు ఊరట**
**టీఎస్‌సీఎస్‌బీ ఏడీజీ శిఖాగోయెల్**




హైదరాబాద్: సైబర్ నేరగాళ్ల చేతుల్లో ఆర్థికంగా మోసపోయిన బాధితుల్లో చాలా మందికి తమ డబ్బును తిరిగి పొందడం ఎలాగో తెలియక నానా ఇబ్బందులు పడుతున్నారు. బాధితుల నుంచి ఫిర్యాదులు అందితన తర్వాత బ్యాంకుల సాయంతో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు డబ్బును ఇతర ఖాతాలకు వెళ్లకుండా ఆపగలుగుతున్నప్పటికీ అలా ఫ్రీజ్ చేసిన డబ్బును తిరిగి బాధితుల ఖాతాలకు మళ్లించడం చాలా ఇబ్బందిగా మారుతున్నది. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) ఏడీజీ శిఖాగోయెల్ బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి, బాధితుల డబ్బు వెనక్కి వచ్చేలా చర్యలు చేపట్టారు.దేశంలోనే తొలిసారిగా లోక్ అదాలత్‌ల ద్వారా బాధితులు డబ్బును తిరిగి పొందే వెసులుబాటు కల్పించారు. దీంతో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 546 మంది బాధితులకు రూ. 2,19,80,840 అందించినట్టు శిఖాగోయెల్ వెల్లడించారు. సైబర్ నేరాల్లో నష్టపోయిన సొమ్మును బాధితులకు తిరిగి చెల్లిస్తున్న టాప్-5 రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని ఆమె తెలిపారు.

ఫ్రీజ్ చేసిన సొమ్మును పొందాలంటే..

బాధితులు తాము ఫిర్యాదు చేసిన పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంబంధిత అధికారి ద్వారా కోర్టులో పిటిషన్ వేయాలి. తమ నుంచి నేరగాళ్లు కాజేసిన డబ్బులు ఏ ఖాతాలోకి వెళ్లాయో వివరించి, ఆ సొమ్మును ఇప్పించాలని పిటిషన్‌లో కోరాలి. అవసరమైతే ఆ పిటిషన్‌కు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్, ఇతర ఆధారాలు జత చేయాలి. అనంతరం విచారణాధికారి ఆ ఖాతాను వెరిఫై చేయడంతోపాటు అందులోని సొమ్మును బ్యాంకర్లు ఫ్రీజ్ చేసినట్టు నిర్ధారించుకుంటారు. ఆ తర్వాత ఆ సొమ్మును బాధితులకు వాపసు ఇప్పించవచ్చన్న అభిప్రాయాన్ని తెలియజేస్తారు. దీంతో ఈ రెండింటినీ కోర్టు బేరీజు వేసుకుని రిఫండ్ కోసం ఆర్డర్ ఇస్తుంది.

ఆ ఉత్తర్వు బ్యాంకులకు చేరిన వెంటనే డబ్బులు బాధితుల ఖాతాల్లోకి వచ్చేస్తాయి. ఎఫ్ఐఆర్ నమోదైన కేసుల్లో డబ్బులు త్వరగా వచ్చే అవకాశం ఉంటుంది. ఎఫ్ఐఆర్ నమోదు కాని కేసుల్లో కూడా బాధితుల డబ్బులు వాపసు ఇప్పించేందుకు సైబర్ సెక్యూరిటీ అధికారులు ఏర్పాట్లు చేశారు. అందుకు కూడా బాధితులు పై విధానాన్నే అనుసరించాలి. నాన్-ఎఫ్ఐఆర్ కేసులకు సంబంధించిన పిటిషన్లు అధిక సంఖ్యలో ఉంటే లోక్ అదాలత్‌లు నిర్వహించి ఒకేసారి క్లియర్ చేస్తుంటారు.

గంటలోపే ఫిర్యాదు చేయండి

సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు 1930 నంబర్‌కు కాల్ చేయాలి. గంటలోపే ఫిర్యాదు చేస్తే నష్టపోయిన మొత్తం డబ్బును వెనక్కి తెచ్చే అవకాశం ఉంటుంది. అందుకే సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడంలో 'గోల్డెన్ అవర్' చాలా ముఖ్యం. డబ్బులు ఎవరికీ ఊరికే రావు. సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. తెలియని వారి నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, వెబ్‌సైట్ లింక్‌లు ఓపెన్ చేయకూడదు. బ్యాంకు ఖాతాలు, డెబిట్/క్రెడిట్ కార్డుల వివరాలు, ఓటీపీలు ఎవ్వరికీ చెప్పకూడదు.

# చేవెళ్ల గడ్డపై మూడోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం



హైదరాబాద్: చేవెళ్ల గడ్డపై మూడో సారి బిఆర్ఎస్ జెండా ఎగురవేసి హ్యాట్రిక్ సృష్టిస్తామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. శ్రీనగర్ కాలనీలోని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాసంలో సోమవారం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కెసిఆర్ కు కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కెసిఆర్ ను ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. త్వరలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తామన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తో కలిసి జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవీ, యెగ్గే మల్లేశం, దయనంద్ గుప్తా, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి , డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిని రివాల్వర్ తో కాల్చిన హెడ్ కానిస్టేబుల్



లక్నో: ఉపాధ్యాయుడిని హెడ్ కానిస్టేబుల్ రివాల్వర్ తో కాల్చి చంపిన సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ముజఫర్‌నగర్‌లో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. వారణాసిలో ధర్మేంద్ర కుమార్ అనే ఉపాధ్యాయుడు తన సిబ్బంది, పోలీసులతో కలిసి యుపి బోర్డు ఎగ్జామ్స్ సంబంధించిన పేపర్లను ఎస్‌డి ఇంటర్ కాలేజీ వద్దకు తీసుకెళ్తున్నారు.

కాలేజీ వద్ద ఎగ్జామ్ పేపర్ల కోసం విద్యాశాఖ అధికారులు, పోలీసులు వేచి చూస్తున్నారు. హెడ్ కానిస్టేబుల్ చందర్ ప్రకాశ్, ధర్మేంద్ర కుమార్ మధ్య చిన్న గొడవ జరిగింది. ప్రకాశ్ తన రివాల్వర్ తీసుకొని కుమార్‌పై కాల్పులు జరిపాడు. వెంటనే ఉపాధ్యాయుడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఉపాధ్యాయుడు చనిపోయాడని పరీక్షించిన వైద్యులు తెలిపారు. వారణాసి ఎస్పి సత్యనారాయణ పర్జాపత్ అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హెడ్ కానిస్టేబుల్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

# ప్రియుడితో కలిసి ట్రోఫీతో ఫొటోలకు ఫోజులిచ్చిన మంధాన




హైదరాబాద్: డబ్ల్యుపిఎల్ 2024 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్‌సిబి విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐపిఎల్‌లో గత 16 సంవత్సరాల నుంచి ఆర్‌సిబి పురుషుల జట్టు ఒక్క టైటిల్‌ను కూడా గెలవలేదు. రెండో సీజన్‌లోనే టైటిల్‌ను సాధించడంతో ఆర్‌సిబి అభిమానుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. భారత జట్టు మాజీ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్, టీమిండియా ఆటగాడు విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్లు ఆర్‌సిబి మహిళల జట్టును అభినందించారు. డబ్ల్యుపిఎల్ టైటిల్ గెలిచిన తరువాత ఆర్‌సిబి కెప్టెన్ స్మృతి మంధాన, బాయ్ ఫ్రెండ్ స్మృతి పలాస్‌తో కనిపించారు. ఈ యువ జంట టైటిల్‌ను చేతిలో పట్టుకొని సందడి చేశారు. గెలుపొందని తరువాత స్మృతి మంధాన, పలాస్ కలిసి ట్రోఫీతో ఫొటోలకు ఫోజులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. 2023 ఆసియా క్రీడల్లో భారత మహిళల జట్టు స్వర్ణం సాధించినప్పుడు కూడా పలాస్ స్మృతి ఫొటోలకు ఫోజులిచ్చారు. ఇద్దరు ప్రస్తుతం డేటింగ్‌లో ఉన్నట్టు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. పలాస్ బాలీవుడ్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పేరుగాంచాడు. ఈవెంట్‌లో మంధానతో పరిచయం ఏర్పడడంతో అది ప్రేమ మారినట్టు బాలీవుడు వర్గాలు కోడైకూస్తున్నాయి.

## మోడీ ప్రభుత్వాన్ని యువత నిలదీయాలి : పివైఎల్

హైదరాబాద్: ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాననీ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీనిచ్చిన మోడీ అధికారంలోకి వచ్చిన పదేండ్లలో యువతను మోసం చేశారని, యావత్ యువతరం మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కెఎస్ ప్రదీప్, వి అజరు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర కమిటీని నిర్వహించారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని తెలిపారు. ఉపాధి అవకాశాలు తగ్గాయని పేర్కొన్నారు. కార్పొరేట్లకు మాత్రం లక్షల కోట్లు రుణ మాఫీ చేశారని తెలిపారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత పడుతున్నదని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ భర్తీలను చేపట్టకుండా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

# బడికి అత్యవసర నిధి 25 వేలు

**జూన్ 10లోపు స్కూళ్లకు మరమ్మతులు**
**మహిళా సంఘాలు,ఎంపీడీవోలకు అధికారం**



హైదరాబాద్: రాష్ట్రంలోని సర్కారు బడుల్లో చిన్న చిన్న మరమ్మతులు చేపట్టేందుకు వీలుగా విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది.

ఇందుకోసం పాఠశాలలకు ఎమర్జెన్సీ అండ్ మెయింటెనెన్స్ ఫండ్‌ను అందుబాటులో ఉంచనున్నది. ఒక్కో స్కూల్‌కు రూ.25 వేలను కేటాయించనున్నది. ఎలాంటి టెండర్లు లేకుండా ఈ నిధులను స్కూళు వాడుకోవచ్చు. ఈ నిధులతో పాఠశాలలకు అవసరమైన స్విచ్‌లు, వైర్లు, ట్యూబ్‌లైట్లు, బల్బులు, ఫ్యాన్లు, నీటి సరఫరా ఏర్పాట్లు, నల్లాల బిగింపు, మూత్రశాలలు, తలుపులు, కిటికీల రిపేర్లను చేసుకోవచ్చు. ఈ పనులన్నింటినీ నూతనంగా ఏర్పాటుచేస్తున్న 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'లు చేపడతాయి. కలెక్టర్ వద్ద అందుబాటులో ఉన్న జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్టు (సింగరేణి), స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌తోపాటు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను ఇందుకు కేటాయిస్తారు. జూన్ 10లోపు అంటే స్కూళ్లు పునఃప్రారంభమయ్యేలోపు మరమ్మతులను పూర్తి చేయాలని గడువుగా నిర్ణయించారు. రూ.లక్ష వరకు పనుల చెల్లింపులు ఎంపీడీవోలు చేస్తారు. అంతకు మించితే జిల్లా కలెక్టర్ల ద్వారా బిల్లులు పొందాల్సి ఉంటుంది.

ఇంజినీర్ల పాత్ర నామమాత్రం

ఇదివరకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)లు ఉండగా, వీటి స్థానంలో ఇప్పు డు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటుచేశారు. పాఠశాల విద్యలోని అన్ని పనులు ఇక నుంచి గ్రామ, మండల, జిల్లా మహిళా సమాఖ్యలు చేపట్టడమే కాకుండా ఇవే పర్యవేక్షణ చేస్తాయి. దీంతో సివిల్ వర్క్స్, ఇంజినీరింగ్ పనుల్లో ఇంజినీర్ల పాత్ర నామమాత్రం కానున్నది. కేవలం టెక్నికల్ అనుమతులివ్వడం వరకే ఇంజినీర్ల పాత్రను పరిమితం చేశారు.

# బిజెపి జేమ్స్‌బాండ్

**కమలం పార్టీకి రూ.6,986కోట్ల విరాళాలు**




న్యూఢిల్లీ : ఎన్నికల సంఘం ఇప్పుడు తెలిసిన వివరాల ప్రకారం ఎలక్టోరల్ బాండ్స్ రూపేణా ఎక్కువ వాటాలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ (బిజెపి) అత్యధికంగా రూ.6986.5 కోట్ల మేర సొమ్మును ఈ ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా సంతరించుకుంది. రాజకీయ పార్టీలను సుసంపన్నం చేసే విరాళాలు చందాల దందాలో ఇప్పుడు ఎలక్టోరల్ బాండ్స్‌ది పెద్దవాటా అయింది. ఇప్పు డు అధికారికంగా ఏ సంస్థ ఎలక్టోరల్ బాండ్స్‌ను కొనుగోలు చేసిందనేది వెల్లడైంది. అంతకు ముం దటి విరాళాల పద్ధతులకు భిన్నంగా 2018లో ఈ బాండ్స్ ప్రక్రియ ఆరంభం అయింది. కాగా అప్పటి నుంచి చూస్తే బిజెపికి ఈ తరహాలో దక్కిన నగ దు ఇతర పార్టీలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉం దని ఇప్పుడు ఆదివారం ఎన్నికల సంఘం వెల్లడించిన గణాంకాల ప్రకారం రూఢీ అయింది. ఇక బి జెపి తరువాత బెంగాల్‌లో అధికారంలో ఉన్న టిఎంసికి ఈ మార్గంలో దక్కిన మొత్తం రూ.1397 కోట్లు. కాగా కాంగ్రెస్ మూడో స్థానంలో నిలిచి రూ 1334 కోట్లు రాబట్టుకుంది. ఇక తెలంగాణలో ఇటీవలి వరకూ అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌కు ఈ క్రమంలో దక్కిన వాటా రూ 1322 కోట్లు. ఇక ఎలక్టోరల్ బాండ్స్‌ను అత్యధిక సంఖ్యలో కొనుగోలు చేసింది ఫ్యూచర్ గేమింగ్ అండ్ హెూటల్ సర్వీసెస్ సంస్థ. కాగా ఈ సంస్థ తమిళనాడులోని అధికార డిఎంకెకు కట్టబెట్టిన బాండ్ల రూపం రూపాయల విలువ రూ.509 కోట్లు. సుప్రీంకోర్టు రూలింగ్ మేరకు ఇప్పుడు రద్దయిన ఈ బాండ్ల వివరాలు పూర్తి కథా కమామిషు సవివరంగా క్రమేపీ వెలుగులోకి వస్తోంది. ఇక బిజెడికి ఈ బాం డ్స్ క్రమంలో ఐదో స్థానంలో నిలిచింది. ఈ పార్టీకి రూ 944.5 కోట్లు. డిఎంకెకు రూ 656 కోట్లు. వైఎస్ఆర్‌సిపికి రూ 442 కోట్లు దక్కాయి. జెడిఎస్‌కు రూ 89 కోట్లు రాగా ఇందులో రూ 50 కోట్లు కేవలం మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ద్వారా అందాయి. ఇక ఎలక్టోరల్ బాండ్స్ కొనుగోళ్లలో ఈ మేఘా రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన ఫ్యూచర్ గేమింగ్ లాటరీ కింగ్ సాంటియాగో మార్టిన్. ఓ దశలో సామాన్య కూలీ. కాలక్రమంలో ఆయన వ్యాపారాలలో చక్రం తిప్పి అ త్యంత ఔదార్యంగా ఈ బాండ్స్ కొనుగోళ్లతో సత్తా చాటుకున్నారు. ఈ సంస్థ మొత్తం మీద రూ 1368 కోట్ల బాండ్స్ కొనుక్కుంది. వీటిలో ఎక్కువగా దాదాపుగా 37 శాతం వరకూ ఒక్క డిఎంకెకే దక్కింది. ఇక దక్షిణాదిలో బిజెపికి ఎంతకూ కొరుకుడుపడని పార్టీగా మారిన డిఎంకెకు ఈ బాండ్ల రూపంలో పలు కంపెనీల నుంచి భారీ స్థాయిలోనే విరాళాలు వచ్చిచేరాయి. వీటిలో మేఘా నుంచి రూ 105 కోట్లు, ఇండియా సిమెంట్స్ నుంచి రూ 14 కోట్లు, ఇక సన్ టీవీ నుంచి రూ 100 కోట్లు దక్కాయి. బాండ్స్‌లలో బిజెపి తరువాతి స్థానాన్ని మమత పార్టీ కొట్టేసింది.

నేషనల్ కాన్ఫరెన్స్‌కు అరకోటే.. సిపిఎంకు సున్నా

రాజకీయ పార్టీలలో ఒక్క డిఎంకెనే తమకు ఎవరి ద్వారా బాండ్ల రూపంలో, ఇతరత్రా విరాళాలు అందాయనేది అందించింది. ఇతర పార్టీలు అంటే బిజెపి . కాంగ్రెస్, టిఎంసి, ఆప్ ఎన్నికల సంఘానికి ఈ వివరాలను ఇప్పటివరకూ అందించలేదు. దీనిపై సుప్రీంకోర్టు సీరియస్ అయిన క్రమంలో ఎన్నికల సంఘం బహిర్గతం చేసిన పార్టీల విరాళాల ఫైలింగ్ ద్వారా ఏ పార్టీకి ఎంతెంత అందింది? ఎవరి ద్వారా అందింది? అనే వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. కాగా చంద్రబాబు సారథ్యపు టిడిపి కి ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా అందింది రూ.181.35 కోట్లు, ఆమ్‌ఆద్మీ పార్టీకి రూ.65 కోట్లు , శివసేనకు రూ.60కోట్లు, ఆర్జేడీకి రూ.56 కోట్లు, ఎస్‌పికి రూ.14 కోట్లు రాగా అకాలీదళ్‌కు రూ.7.26 కోట్లు వచ్చాయి

, అన్నాడిఎంకె అందుకున్న మొత్తం రూ.6 కోట్లు , అత్యల్పం గా నేషనల్ కాన్ఫరెన్స్‌కు అందింది కేవలం అరకోటి అంటే రూ.50లక్షలు, ఇక సిపి ఎం తెలిపిన వివరాల మేరకు వీరికి నిధులు ఈ బాండ్ల రూపంలో ఒక్క టి కానీ అందలేదు. మజ్లిస్, బిఎస్‌పిలు సంబంధిత విషయం లో ఎటువంటి రశీదులుపొందు పర్చలేదు. ఇక ఈ బాండ్స్ ద్వారా ప్రాంతీయ పార్టీలన్నింటికి కలిపి అందిన మొత్తం రూ 5221 కోట్లు అని వెల్లడైంది.

# జగన్‌ను సాగనంపండి



హైదరాబాద్ : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అవినీతిలో పోటీ పడుతూ రాష్ట్ర సంపాదను లూటీ చేస్తుందని, అవినీతి సర్కార్‌ను వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఇంటికి సాగనంపి ఎన్‌డిఏ కూటమికి అధికారం కట్టబెట్టాలని ప్రధాని నరేం ద్ర మోడీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ, జగన్‌పార్టీలు రెండు వేర్వేరు కాదని, వీటిని ఒకే కుటుంబం నడుపుతోందని విమర్శించారు. కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం దేశంలోని ప్రజలందరికీ సేవ అందించడమే లక్ష్యంగా పని చేస్తోందని, ప్రతి పేద గురించి ఆలోచించే ప్రభుత్వమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. దేశ జనాభాలో 30 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చామని, ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి 10 లక్షల ఇళ్లు ఇచ్చామన్నారు. పల్నాడు ప్రాంతంలోని పేదలకు 5 వేల పక్కా ఇళ్లు కేటాయించామని జల్ జీవన్ మిషన్ ద్వారా ఏపీలోని కోటి మందికి శుద్ధమైన తాగునీరు అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఆదివారం పల్నాడు జిల్లా బొప్పూడిలో టిడిపి, బిజెపి, జనసేన ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభకు ముఖ్య అతిథిగా హాజరైయ్యా రు. ముందుగా తెలుగు ప్రజలందరికీ నమస్కారం మీ అభిమానానికి కృతజ్ఞుడినని అనడంతో సభికులను ఆకట్టుకుంది. ఈసందర్భంగా మాట్లాడుతూ రెండు రోజుల కితం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందని, వెంటనే ఎపికి రావడం సంతోషంగా ఉందని, కోటప్పకొండ దగ్గ ర బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆశీర్వాదం లభిస్తున్నట్లు భావిస్తునన్నారు. ఈ ముగ్గురి ఆశీర్వాదం మనకి లభిం చి మనం అధికారంలోకి రావాలని,దృడమైన నిర్ణయా లు తీసుకునేందుకు దైవబలం ఉండబోతోందన్నారు. ఈ సారి ఎన్నికల ఫలితాలు జూన్ 4న రాబోతున్నాయని, ఈ ఫలితాల్లో ఎన్డీఏ కూటమి 400కి పైగా సీట్లు సాధించుకోవాలని, అభివృద్ధి చెందే భారత్ సాకారం చేసుకుందాం. అభివృద్ధి బాటలో ఏపీని నడిపించుకుం దాం. మీరంతా నడుం బిగించి మెజార్టీ సీట్లు గెలిపించాలని కోరారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ రాష్ట్ర భవిష్యత్తుకు చేసిన కృషి అనిర్వచనీయమ ని, ఎన్డీఏ కూటమి లక్ష్యం వికసిత భారత్. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని,ఆ ల క్ష్యంలో భాగంగా ఆంధ్రరాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చే సుకుందామని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ తో రా ష్ట్రాన్ని పురోభివృద్ధిలో నడిపించుకుందామని పేర్కొన్నా రు. ఆయుష్మాన్ భారత్ పథకంతో పేదల ఆరోగ్యాన్ని పరిరక్షించామని ఈ రాష్ట్రంలో కోటిన్నర మందికి ఉచిత వైద్యం అందించినట్లు, చిన్న సన్నకారు రైతులకు కిసాన్ సమ్మాన్ నిధిగా రూ.700 కోట్లు ఇచ్చామన్నారు. కూటమిపట్ల రాష్ట్ర ప్రజల అభిమానం, సిఎం జగన్ రెడ్డి ప్రభుత్వంపై మీకున్న కోపం ఇక్కడకు వచ్చిన జనాభాతో బయటపడిందని, యువతలోని నైపుణ్యాన్ని తట్టిలేపి విద్యా కేంద్రంగా మార్చాలని భావించినట్లు తెలిపారు. గుంటూరులో ఎన్ఐడీఎం, పాలసముద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ అండ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్, తిరుపతిలో ఐఐటీ, కర్నూలు, శ్రీసిటీలో ట్రిపుల్ ఐటీ లు, విశాఖపట్నంలో ఐఐఎం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ, మంగళగిరిలో ఎయి మ్స్, విజయవాడలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్స్, తాడేపల్లిగూడెంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విజయనగరంలో ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ సంస్థలన్నీ ఇక్కడ ఏర్పాటు చేసి, రా ష్ట్ర యువతను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేలా ఏ ర్పాటు చేశామని పేర్కొన్నారు. శ్రీరాముడిని మంది రం నిర్మించుకున్నామని, మన కళ్ల ముందు సాక్షాత్కరించేది ఎన్‌టిఆర్ శ్రీరాముడిగా, శ్రీకృష్ణుడిగా నటించడం కాదు జీవించారని ప్రశంసించారు. ఎన్‌టిఆర్ జీవితాన్ని పేదల కోసం రైతుల హక్కుల కోసం చేసిన పోరాటం వారికి అందించిన సేవను గుర్తు చేసుకోవాలని, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్టీఆర్‌ను ఏ విధంగా ఇబ్బంది పెట్టిందో అందరం చూశామన్నారు.

# కొత్తిమీర రసం రోగనిరోధక శక్తికి మంచిది..

కొత్తిమీర ఆకులను ఆహారం రుచిని పెంచడానికి ఉపయోగిస్తారు. ఇది మీ ఆహారానికి మంచి రుచి మరియు సువాసనను ఇస్తుంది. కొత్తిమీర వంటకే కాదు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి మీరు కొత్తిమీర రసం తాగవచ్చు. కొత్తిమీర రసంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, ఎందుకంటే ఇందులో అనేక వైద్యం చేసే ఫైటోన్యూట్రియెంట్లు మరియు యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి.కొబ్బరి వలె, కొత్తిమీర మొక్క యొక్క అన్ని భాగాలు వేర్లు, కాండం, ఆకులు మరియు గింజలతో సహా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది అనేక వ్యాధులను నివారిస్తుంది మరియు క్రిమినాశక మరియు కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటుంది. కొత్తిమీర ఆకుల ఆకుపచ్చ రంగు చేదు నీటిని గుర్తుకు తెస్తుంది కానీ దాని వాసన మరియు రుచి అద్భుతమైనది. కొత్తిమీర రసం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో చూద్దాం. ఫిట్‌నెస్‌ని కాపాడుకోవడానికి దీన్ని రెగ్యులర్‌గా తినండి.



కంటి చూపును పెంచుతుంది: కొత్తిమీర ఆకుల్లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది కంటి చూపును పెంచడానికి సహాయపడుతుంది. కొత్తిమీర ఆకులను రోజూ వాడడం వల్ల వయసు సంబంధిత మచ్చల క్షీణత ఆలస్యం అవుతుందని మరియు కండ్లకలకను నయం చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: కొత్తిమీర ఆకుల్లో విటమిన్ సి, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఎతో పాటు ఈ రెండు పోషకాలు మీ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. విటమిన్ సి తెల్ల రక్త కణాలు సమర్థవంతంగా పనిచేయడానికి మరియు ఇనుమును గ్రహించడంలో సహాయపడుతుంది.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం: ఎంజైమ్‌ల కార్యకలాపాలను ప్రోత్సహించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్ల ఉనికి కారణంగా కొత్తిమీర ఆకుపచ్చ రంగులో ఉంటుంది. ఇది ఇన్సులిన్ స్రావాన్ని ప్రేరేపిస్తుంది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ని రోజూ తాగడం వల్ల బ్లడ్ షుగర్ ఎక్కువగా ఉన్నవారికి సహాయపడుతుంది.

చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: నేటి జీవనశైలిలో ప్రతి ముగ్గురిలో ఒకరికి కొలెస్ట్రాల్ సమస్యలు ఎక్కువ. కొత్తిమీర రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎల్‌డిఎల్ (చెడు) కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మరియు హెచ్‌డిఎల్ (మంచి) కొలెస్ట్రాల్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

ఎముకలకు బలం చేకూరుస్తుంది: కొత్తిమీరలో కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియం మరియు ఫాస్పరస్ వంటి ఎముకల ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కొత్తిమీరలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు గౌట్‌తో సంబంధం ఉన్న నొప్పి నుండి ఎముకను రక్షిస్తాయి.

ఉదర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఉదర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందికొత్తిమీర ఆకులలో చాలా ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణ సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కడుపు నొప్పి, అతిసారం, గ్యాస్ లేదా వికారం వంటి వివిధ జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

చర్మ ఆరోగ్యం: ఐరన్, విటమిన్ ఇ మరియు విటమిన్ ఎ యొక్క బలమైన మూలంగా, కొత్తిమీర చర్మాన్ని నాశనం చేసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కొత్తిమీర అదనపు నూనెను పీల్చుకునే సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున జిడ్డుగల చర్మానికి కూడా మంచిది. ఇది యాంటీమైక్రోబయల్, యాంటిసెప్టిక్ మరియు యాంటీ ఫంగల్ ఏజెంట్, ఇది చర్మాన్ని శాంతపరచడానికి మరియు చల్లబరుస్తుంది.

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: కొత్తిమీర ఆకులు మూత్రవిసర్జనగా పనిచేస్తాయి, సహాయపడతాయి. ఇది రక్తపోటును తగ్గించడంలో మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ కారకాలు మీ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

ఇన్ఫెక్షన్‌ను తట్టుకుంటుంది: కొత్తిమీర ఆకులలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి మొక్కల సమ్మేళనాల వల్ల కలిగే ఆహార అలెర్జీల వంటి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. ఇది సాల్మొనెల్లా ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

# ప్రతీ పనీ ఓ అనుభవమే..!

భగవంతుడి కొరకు పని చేయడం అనగా దేహంతో దైవాన్ని ప్రార్థించడమే అంటారు శ్రీమాత. ఏ పని చేయని యెడల జీవితం నిస్సారంగా ఉం టుంది. కర్మ చేయకుండా, ధ్యానంలోనూ, జపంలోనూ ఉండి, ముక్కు మూసుకుని కూర్చుంటే ఏవిధమైన అనుభవము పొందలేము. జీవితము అనేది అనుభవానికి ఒక క్షేత్రముగా ఉంటుంది. మనము చేసే ప్రతి పని, కదలి కలన్నియూ, ప్రతి భావన ఒక అనుభవం కాగలదు. అందు వలన ఏదో వ్యాపకం పెట్టుకుని పనిచేస్తూ ఉంటే, అనేక అనుభవాల వలన, పరిస్థితుల వలన, ఇతరులతో సంబం ధం వలన సాధనలో మనం ఎంతవరకు పురోగించామో తెలియును. శ్రీ అరవిందాశ్రమంలో ప్రతివారూ పనిచేస్తారు. అయి తే వారికి ఏవిధమైన వేతనాలు వుండవు. ప్రతి ఒక్కరూ పరిపూర్ణత కోసం ఆకాంక్షించడమే నిజమైన ఆధ్యాత్మిక అం టారు అమ్మ. ఏ పని చేస్తున్నాం, ఎంత పనిచేసారు అనేది ముఖ్యం కాదు. అంతరంగంలో ఏ భావంతో, ఏ చైతన్యం తో చేసార నేదే ముఖ్యం. గొప్ప పని, హీనమైన పని అనే తార తమ్యా లు లేకుండా కర్మలు నిర్వహిస్తారు.

భగవంతుడి దృష్టిలో అన్ని పనులు సమానమే. కవి త్వం చెప్పడం గొప్పది అని, వంట చెయ్యడం తక్కువ రక మైన పని అని భావించకుండా మన చర్యలన్నింటినీ భగవ దర్పణగా చేసినప్పుడు, అన్నిటికీ సమానమైన ప్రాము ఖ్యత లభించును. గృహమును శుభ్రం చేసే సాధారణ ప్రక్రియను కూడా, పరిపూర్ణత, పురోగమనం సాధించాలనే దృష్టితో చేసినప్పు డు, అదే మనను ఉన్నత చైతన్యమునకు కొనిపోగలదు. ఇక ఉన్నతమైన పనులుగా భావించే, సాహిత్యము, పరిశోధనలు, కళలు మున్నగు వాటిని కీర్తి కోసంగానీ, స్వాభిమానం, సంతృప్తి కోసంగానీ లేదా ఏదో వస్తువును పొందాలనీ అనుకున్నప్పుడు తిరోగమనమే అవుతుంది. అందులో పురోగమనం అనేది అసలు ఉండదు.అందువలన కర్మలను అంతరంగ వైఖరిపై ఆధారపడి చేయాలి. అప్పుడు శ్రీ మాతనే మన ద్వారా పని చేస్తుం దనే అవగాహన మనకు ఏర్పడును. ఏమి చేస్తున్నా అది అమ్మ పనే కాని మన సొంతం కాదు అనేది సత్యం. శ్రీమాత ఉన్మీలనమై ఉన్నప్పుడు, మనము ధ్యానము చేయకపోయినా, పని ద్వారానే మనకు కావలసినది అందు తూనే ఉంటుంది. అహంకారంతో, స్వార్థపూరితమైన వ్యక్తి త్వంతో చేసే పనిని మన సొంతం అనుకుంటేనే సమస్యలు చుట్టుముడతాయి. అందుచేత ఎవరైనా పనిని తమదని చెప్పడం మానేస్తే పెద్ద చిక్కుముడి విడిపోతుంది అంటారు అమ్మ. మంచి భావాలతో నిష్కామ కర్మ చేస్తున్నప్పుడు, సహజంగానే కష్టాలు, సమస్యలు, ఆటంకాలు అధికంగా ఉంటాయి. వాటిని దివ్యమాత సహాయంతో, దృఢమైన సంకల్ప బలంతో, సమదృష్టితో వాటిని ఎదుర్కోవల యును. అప్పుడే అత్యద్భుతమైన ఫలితములను పొంద వచ్చును.

పని చేసేటపుడు బయట ఏవో ఆటంకములు కలుగుతూ ఉ ంటే, దృష్టిని బాహ్యము నుండి మన లోపలికి మరలించిన అటువంటి ఇబ్బంది, అలజడి మనలోనూ చూస్తాము. అంతరంగంలో మార్పు చేసుకుంటే బాహ్యం లోని పరిస్థితులన్నియు చక్కబడతాయి. ఎష షతా రీ శిఎ %ూ%్ల%అఎ అ%్లష ఫఎ అంటారు దివ్యమాత. నా ఇచ్ఛకాకుండా ప్రభూ మీ సంకల్పమే నెరవేరాలి అని మనము నిరంతరమూ దైవాన్ని ఆకాంక్షిస్తూ ఉండ వలయును. మనస్సును నిశ్చల నీరవతలో ఉంచి ఏకా గ్రతతో పనులు చేసినప్పుడు ఒక గంటలో చేసే పనిని అతి శీఘ్రముగా, తక్కువ సమయంలో ఎంతో సమర్థవం తంగా, పరిపూర్ణముగా చేయగలమని శ్రీ మాత చెప్పారు. ఇతరులు ఏమి చేస్తున్నారా అనే దానితో సంబంధం లేకుండా, మన పనిని ఆత్మోత్సాహంతో, సంకల్ప బలంతో చేయాలి. అప్పుడు అమ్మ శక్తి మనలో పనిచేయడం ద్వారా కర్మలన్నియూ సునాయాసంగా జరుగుతాయి.

పనులలో మనం అనుసరించే పద్ధతి ద్వారా జీవితా న్ని దైవ ఆరాధనగా మలచుకోవచ్చు. చేసే బాహ్య కర్మలన్ని టినీ, మన ఆలోచనలన్నింటినీ, సమస్త క్రియలను, మన లోనూ, జగత్తులోనూ, ఉన్న ఆ అనంతునికి సమర్పించ వలయును. భక్తితో సమర్పించిన పత్రం, పుష్పం, ఫలం, ఉదకమును కూడా ఆనందంగా స్వీకరిస్తానని గీతాచార్యు డు అంటాడు కదా. ఇట్టి భావమునే శ్రీమాత తన డైరీలో 12 మార్చి 1914లో ప్రార్థనలుగా (ధాన్యములో) వ్రాసి కొన్నారు. మనము నిజంగా దైవ కార్యాలు చేయాలని అను కున్నప్పుడు, కోరికలకు స్వాభిమానమునకు,

అహంకార మును అతీతంగా వుండవలయును. జీవితమంతా పరం ధామునికి నివేదనతో కానుకలాగా సమర్పణ చేయాలి. అదే మన జీవిత పరమార్థం కావాలి. మన సంకల్పానికి, దివ్య సంకల్పానికి బేధం లేకుండా, ఆమె ప్రబోధనతో మన కర్మలన్నీ జరిగిపోతే జీవితం పరిపూర్ణత్వం సాగుతుంది.

# మణిపూర్ మహిళల సంక్లిష్ట సమస్యలు..


మణిపూర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భాగస్వాములు. ఆ రాష్ట్రంలోని ఇంఫాల్ లో గల ఇమా మార్కెట్ ను చూస్తే మనకు ఈ వాస్తవం తెలిసిపోతుంది. ఎందుకంటే ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఈ మార్కెట్ ను నిర్వహించేది అందరూ మహిళలే. డేటా ప్రకారం బ్యూరో క్రసీ, మేనేజ్ మెంట్, న్యాయ విభాగాల్లో పురుషుల కంటే మహిళల భాగస్వామ్యమే ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో ఉపాధి పొందిన మహిళల సంఖ్య కూడా అఖిల భారత సగటు కంటే ఎక్కువగా ఉంది. అంతేకాదు.. ఆర్థిక వ్యవస్థతోపాటు సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించడంలో అక్కడి మహిళలు ఎప్పుడూ ముందుంటారు. చరిత్రను గమనిస్తే ఇది మనకు అవగతమవుతుంది. ఏఎఫ్ఎస్పీఏ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని పదహారేళ్లు నిరాహార దీక్ష చేసిన ఇరోమ్ షర్మిల, ఇండియన్ ఆర్మీ వాళ్లు మణిపూర్ మహిళపై లైంగిక దాడి చేశారని ఆరోపిస్తూ 'ఇండియన్ ఆర్మీ రేప్ అస్' అంటూ నగంగా, ధైర్యంగా నిరసన తెలిపిన ఘటనలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. మరోవైపు చూసుకుంటే అక్కడ మహిళా రాజకీయ నాయకుల శాతం చాలా తక్కువ. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లలో మహిళల సంఖ్య కేవలం ఐదు మాత్రమే. ఓ వైపు ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు మరోవైపు రాజకీయంగా వెనకబడడానికి అనేక కారణాలు ఉన్నాయి.. ఆర్థిక వ్యవస్థ, ఇతర విభాగాల్లో మణిపూర్ మహిళలు పోషించే ప్రధాన పాత్ర అక్కడి సంస్కృతి, గిరిజన సమాజం వల్ల రాలేదు. దీని వెనక చారిత్ర కారణాలు ఉన్నాయి. తీవ్ర నిర్బంధంలో తమను తాము రక్షించుకునేందుకు మహిళలు అవలంభించిన విధానాల వల్ల శతాబ్దాల తర్వాత మహిళలు పలు రంగాల్లో రాణించగలుగుతున్నారు. 15వ శతాబ్దంలో ఖగెంబా అనే రాజు మణిపూర్ రాజ్యాన్ని పాలించే వారు. ఈ రాజ్యానికి నాలుగు వైపులా అహౌమ్, మొగలులు, బర్మీస్, షింగ్ శత్రు సామ్రాజ్యాలు ఉండేవి. ఈ రాజ్యాలు మణిపూర్ పై తరచూ దాడులు చేసేవి. తరచూ జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి అప్పటి రాజు ఖగేంబా కొత్త నిబంధనలను తీసుకువచ్చాడు. 17 నుంచి 60 సంవత్సరాల మధ్యలో ఉన్న మగవాళ్లు తప్పనిసరిగా సైన్యంలో చేరాలని ఆదేశాలు జారీ చేశాడు. ఈ నిర్ణయం మణిపూర్ రాజ్యంలో ఉన్న కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపింది. కుటుంబాలను పోషించడానికి మగవాళ్లు అందుబాటులో లేకపోయారు. సైన్యంలో పని చేస్తున్న మగవాళ్లకు కూడా సరిగా జీతాలు ఇచ్చే వారు కాదు. దీంతో తమను తాము బతికించుకోవడానికి, ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చుకోవడానికి తప్పనిసరిగా మహిళలు మార్కెట్లోకి రావాల్సి వచ్చింది. వివిధ రకాల పనులు చేయడంతోపాటు చిన్నచిన్న వ్యాపారాలను నడపాల్సి వచ్చింది. ఇలా ఇంఫాల్ పట్టణంలో క్రమక్రమంగా ఒక పెద్ద మార్కెటే ఏర్పడింది. . దీంట్లో కేవలం మహిళలే పని చేస్తారు. దీని వల్ల మహిళలు స్వతంత్రంగా వ్యవహరించడం నేర్చుకోవడంతోపాటు సమాజ బాధ్యతలను కూడా అర్థం చేసుకోగలిగారు ఈ మార్కెట్ ఇప్పటికీ ఉంది. ఇక్కడ సుమారు నాలుగు వేల మంది మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు చేస్తుంటారు. ఆర్థికంగానే కాదు.. సామాజిక సమస్యలపై, హక్కుల కోసం పోరాడడంలోనూ మణిపూర్ మహిళలు శతాబ్దాలుగా ముందు ఉంటూనే ఉన్నారు. 1904లో బ్రిటీషర్లకు వ్యతిరేకంగా మణిపూర్ మహిళలు ముందుండి పోరాడారు. దీన్ని ఫస్ట్ వుమెన్ వార్ అని కూడా అంటారు. 1939 సమయంలో కూడా వరి ఎగుమతులకు వ్యతిరేకంగా మహిళలు పెద్ద ఉద్యమాన్నే నడిపారు. అప్పటి రాజు, బ్రిటీష్ కార్యాలయాల ఎదుట వేల మంది మహిళలు నిరసన తెలిపారు. వరి ఎగుమతులపై నిషేధం విధించడంలో విజయం సాధించగలిగారు. రాజకీయాల విషయానికి వస్తే మహిళల భాగస్వామ్యంలో అత్యంత అధ్వాన్నంగా ఉన్న రాష్ట్రాల్లో మణిపూర్ ఒకటి. 'మింట్' విశ్లేషణ ప్రకారం భారతదేశ సగటు కంటే మణిపూర్ రాష్ట్రంలో రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం చాలా తక్కువ. వ్యాపారాల్లో, ఇతర విభాగాల్లో రాణించగలుగుతున్న మహిళలు రాజకీయాల్లో రాణించలేకపోవడానికి కూడా చారిత్రక కారణాలే ఉన్నాయి. మొదటిది రాష్ట్ర చరిత్రలో మహిళా ఆధిపత్య రాజకీయ వ్యవస్థ లేకపోవడం. అక్కడ మహిళలు పరిపాలించిన దాఖలాలు లేవు. అంతేకాకుండా రాజులుగా, రాజకీయ నాయకులుగా, సైన్యంలోనూ మగవాళ్ల ఆధిపత్యమే కొనసాగింది. రెండో కారణం భారతదేశ రాజకీయ వ్యవస్థ. ఓడిపోతారనే భయంతో ఇక్కడ పార్టీలు మహిళలకు టికెట్లు కేటాయించేందుకు వెనుకంజ వేస్తాయి. అంతేకాకుండా పోటీ చేయాలంటే కావాల్సినంత డబ్బులు వారి వద్ద లేకపోవడం. అయితే ప్రస్తుతం ఇందులో కూడా మెల్లమెల్లగా మార్పు వస్తోంది. అసెంబ్లీలో అడుగుపెట్టారు.

ఇది ఆ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం. 2017లో కాంగ్రెస్ పార్టీ మూడు శాతం మహిళలకు టికెట్లు ఇవ్వగా, 2022లో 7.5 శాతం మహిళలు టికెట్లను కేటాయించింది. బీజేపీ కూడా మహిళలకు కేటాయించే టికెట్ల సంఖ్యను పెంచింది. మణిపూర్ లో మహిళల పరిస్థితిని అర్థం చేసుకోవడం సంక్లిష్టమే అవుతుంది. ఓ వైపు మహిళలు ఆర్థికంగా, స్వతంత్రంగా బతుకుతూ కనిపిస్తుండగా, మరోవైపు రాజకీయంగా అణకదొక్కబడు తూ కనిపిస్తుంటారు. దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాల్సిందేమిటంటే మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా బతుకుతూ కనిపించినా, ఆందోళనల్లో భాగస్వాములైనా స్త్రీలు సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నారని భావించలేం.

# ఆత్మవిశ్వాసంతో ముసుగు తొలగింది..!

జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదురయినప్పుడు అనుకూలంగా మార్చుకోడానికి ధైర్యంగా ముందుకు అడుగు వేయాలి. ప్రార్థన చేసింది అదే. బాల్యం నుంచి బొల్లి సమస్యతో బాధపడుతూ ముఖాన్ని కొన్నేళ్లపాటు ముసుగులో దాచుకుంది. ఆత్మవిశ్వాసంతో తీసుకున్న నిర్ణయంతో మచ్చలున్న ముఖానికే మెరుగులు దిద్దుకుంది. హేళన చేసిన వారి నోటికి తాళం వేసి మనసుకు అయిన గాయాలను తొలగించుకుంటోంది. ఒకప్పుడు సన్నగా, నాజుగ్గా, అందంగా ఉన్న వాళ్లు, ఏ లోపం లేని వాళ్లే మోడలింగ్ రంగానికి వచ్చే వారు. కాని గత కొంత కాలం నుంచి ఈ రంగంలో కూడా మార్పులు వస్తున్నాయి. యాసిడ్ దాడి బాధితులు, లింగవివక్ష గురయిన వాళ్లు, బిడ్డతల్లులు కూడా ఈ రంగంలో పాల్గొని తమ ఆత్మవిశ్వాసాన్ని నిరూపించుకుంటున్నారు. వాళ్లలో బెంగుళూరుకు చెందిన ప్రార్థన కూడా చేరారు. తన ముఖం మొత్తం బొల్లి మచ్చలు. అయినా బాధపడకుండా ఆ మచ్చలతోనే తనదైన స్టైల్‌లో తన ముఖాన్ని తీర్చిదిద్దుకుంటూ ముందుకు వెళు తున్నారు. 'నాకు పదకొండేళ్ల వయస్సులో ముఖానికి అక్కడక్కడ తెల్లని మచ్చలు వచ్చాయి. మొదట వాటిని పెద్దగా పట్టించుకోలేదు. రోజురోజూకి వాటి పరిమాణం పెరుగుతూ వచ్చింది. డెర్మటాలజిస్టు దగ్గరకు వెళ్లాం. 'ఇది పిల్లల్లో చాలా సాధారణమైన అంశమని, నులిపురుగల వల్లే ఇలా వచ్చి ఉండొచ్చు' అని, మందులు ఇచ్చారు. వాటిని ఎన్ని రోజులు మింగినా లాభం లేకుండా పోయింది. పరిస్థితి మరింత తీవ్రం అయింది. మచ్చలు పెద్దవి అయ్యి, నా ముఖాన్ని నేనే చూసుకోలేకపోయాను. ఆ మచ్చలు తగ్గాలని ఇతర చికిత్సలు కూడా తీసుకున్నాను. అయినా తగ్గలేదు. దాంతో క్లాసులో తోటి పిల్లలు నావైపు విచిత్రంగా చూడసాగారు. ఆ మచ్చలు కనబడకుండా మందపాటి మేకప్ వేసుకుని కొన్ని నెలలు స్కూలుకు వెళ్లాను. ఎన్ని రోజులైనా మచ్చలు తగ్గకపోవడంతో మరొక చర్మవ్యాధి నిపుణుని సంప్రదించాం. వారు చర్మ పరీక్షలు చేసి, బొల్లి (ల్యూకోడెర్మా) వ్యాధి అని నిర్ధారించారు. చర్మానికి ప్రమాదం కలిగించే మేకప్ వేయొద్దని చెప్పి, ట్యాబ్లెట్లు ఇచ్చారు. ఎనిమిది సంవత్సరాల పాటు ఆ మందులు వాడాను.

**పెళ్లి అవ్వడం కష్టమన్నారు...** రోజూ వారీ పనుల కోసం దుకాణానికి, బజారుకు, స్కూలుకు వెళ్లినప్పుడు నా ముఖాన్ని స్కార్ఫ్‌తో కప్పుకుని వెళ్లాను. దానికి స్కూలు యాజమాన్యం ఒప్పుకోలేదు. అమ్మనాన్నలు సంతకం చేసి ఇచ్చిన లెటర్ ఆధారంగా నన్ను స్కూల్లో స్కార్ఫ్‌తో అనుమతించారు. భయంభయంగానే స్కూల్‌డేస్ గడిచాయి. తెలియని వాళ్లు, స్నేహితులు, ఉపాధ్యాయులు, టీచర్లు, బంధువులు అందరూ నన్ను వింతగా చూసేవారు. స్కూల్లో నన్ను 'ముసుగు అమ్మాయి' అని పిలిచేవారు. నా ముఖానికి ఏం అయ్యిందో చూపించాలని అడుగుతుండేవారు. ఒక్కోసారి స్కార్ఫ్ తీసి మరీ చూసేవారు. జాలిగా చూసేవారు. భవిష్యత్తులో పెళ్లి చేసుకునేందుకు ఎవరూ ముందుకు రారని ఆట





పట్టించేవారు. అప్పుడు నా మనుసు ఎంతో వేదనకు గురయ్యేది. నాలో నేను కుమిలిపోయాను. మా అమ్మనాన్నలు కూడా నన్ను చూసి చాలా బాధపడ్డారు. కాని వారు ధైర్యం తెచ్చుకుని నన్ను మంచిగా చదవమని ప్రోత్సహించేవారు.

ఇంటర్ పరీక్షలు జరుగుతున్న సమయంలో తీవ్రమైన కడుపు నొప్పి. ఫెలోపియన్ ట్యూబ్‌లో అండాశయ తిత్తి ఉన్నట్లు తెలిసింది. పరీక్షలు రాయలేక పోయాను. పరిస్థితి విషమించ డంతో అత్యవసర లాపరో స్కోపీ ద్వారా వైద్యులు శస్త్రచికిత్స చేశారు. దాంతో మూడు నెలలు బెడ్‌రెస్ట్‌లో ఉన్నాను. ఒక ఏడాది చదువు ఆగిపోయింది. అయినా నిరుత్సాహ పడకుండా ఇంట్లోనే ఉండి పై తరగతుల పుస్తకాలు చదివాను.

**ఆత్మవిశ్వాసంతో ముసుగు తొలగింది!**

వైద్యం కోసం తరచూ హాస్పటల్‌కు వెళ్లి, వస్తూ ఉండేదాన్ని. ఆ క్రమంలో ముసుగు వేసుకునేదాన్ని కాదు. వైద్యులు, సిబ్బంది కూడా నన్ను నిరంతరం పాజిటివ్ థింకింగ్‌లో ఉండమని కౌన్సిలింగ్ ఇచ్చారు. పదిరోజుల పాటు ప్రేమతో శ్రద్ధగా చూసుకున్నారు. అక్కడే నాలో ఆత్మవిశ్వాసానికి బీజం ఏర్పడింది. వారి ఇచ్చిన ప్రోత్సాహంతో ముఖానికి ఏ ముసుగు వేసుకోకుండా బయటకు వచ్చాను. అప్పుడే నా చర్మం పట్ల అభద్రత భావాన్ని తొలగించే ప్రయత్నం చేయాలని నిర్ణయించు కున్నాను' అని వివరించారు ప్రార్థన. ఆమె ముఖం నుదిటి మీద, ముక్కు, కను రెప్పలపై, పెదవులకు, మూతి భాగంలో ఉన్న మచ్చల చుట్టూ రకరకాల మెరుపులు అద్దింది. జీవితం మీద ఆశలు కల్పించేలా కొటేషన్లు పెడుతూ ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు పెట్టసాగింది. తనకు ఎదురైన సంఘటలను బహిరంగంగానే పంచుకుంది. తెలిసిన వాళ్లంతా ఆమెకు కల్పించి ప్రోత్సహించారు. ఇప్పుడు అనేక వ్యాపార ప్రకటన సంస్థలు ఆమెను వెతుకుంటూ వచ్చాయి. చాలా తక్కువ కాలంలోనే మ్యాగజైన్‌కు మోడల్‌గా మారిన ప్రార్థన ఇప్పుడు తన చర్మానికి సంబంధించిన చికిత్సలు కూడా చేయించుకోవడం కూడా నిలిపివేశారు. ఒకప్పుడు ఆగిపోయిన తన చదువును కొనసాగిస్తూనే మోడలింగ్ చేస్తున్నారు. ఎప్పుడూ భయం, ఆందోళన కనిపించే ఆమె ముఖంలో ఇప్పుడు పూర్తి నమ్మకం, ధైర్యం, చిరునవ్వుతో కూడిన ఆత్మవిశ్వాసం కనిపిస్తున్నాయి.

# వస్తువులను నచ్చిన చోట రిపేర్ చేయించుకునే ప్రయోజనాలు కల్పించనున్న కేంద్రం!

న్యూఢిల్లీ: కారు, సెల్‌ఫోన్, ఇతర వినియోగ వస్తువుల కంపెనీలు తమ ఉత్పత్తుల వివరాలను తెలియజేయడం తప్పనిసరి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్టు తెలుస్తోంది.దీనివల్ల వినియోగదారులు తాము కొన్న ఉత్పత్తులను తామే సొంతంగా రిపేర్ చేసుకోవడం లేదా థర్డ్ పార్టీ వ్యక్తితో రిపేర్ చేయించుకునే వెసులుబాటును పొందగలరని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం కారు, సెల్‌ఫోన్, ఇతర వినియోగ వస్తువులకు సంబంధించి తయారీ కంపెనీలు రిపేర్, ఇతర విడి పరికరాలకు సంబంధించి వాటి విడిభాగాలపై పూర్తిగా యాజమాన్య హక్కులను కలిగి ఉంటున్నాయి. అయితే, వీటిని కొన్న కస్టమర్లు చిన్న చిన్న రిపేర్‌లు వచ్చి, థర్డ్ పార్టీ వ్యక్తితో చేయించిన తర్వాత మళ్లీ సమస్య ఏర్పడి వాటిని కంపెనీ సర్వీస్ సెంటర్లలో చూపిస్తే కంపెనీలు నిరాకరిస్తున్నాయి. మరికొన్ని సందర్భాల్లో కొన్న వస్తువుకు సంబంధించి ఒరిజినల్ విడి భాగాల కోసం తిరిగి అదే కంపెనీ వద్దకు వెళ్లాలి. అలాంటి సందర్భాల్లో కంపెనీ నిర్ణయించిన ధరలే వినియోగదారులు కొనాల్సి వస్తోంది. ఇలాంటి వాటి వల్ల వినియోగదారులు ఎక్కువ నష్టపోతున్నారని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే వినియోగ వస్తువుల రిపేర్‌కు సంబంధించికంపెనీలు పొందుపరచడాన్ని తప్పనిసరి చేయనుంది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ 'రైట్ టూ రిపేర్ ' నిబంధనలను రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది.

# రూ. 2 లక్షల కోట్లు దాటిన వాణిజ్య లోటు..!

**(న్యూఢిల్లీ)**

ప్రస్తుత ఏడాది జూన్ నెలకు సంబంధించి భారత ఎగుమతులు 22.95 శాతం వృద్ధి చెంది 64.91 బిలియన్ డాలర్లు(రూ. 5.19 లక్షల కోట్ల)కు చేరుకుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. అలాగే, దిగుమతులు ఏకంగా 55.72 శాతం పెరిగి 82.42 బిలియన్ డాలర్ల(రూ. 6.59 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. సమీక్షించిన కాలంలో వాణిజ్య లోటు 26.18 బిలియన్ డాలర్లు(రూ. 2.09 లక్షల కోట్లు)గా నమోదైంది. బొగ్గు, కోక్, బ్రికెట్ల దిగుమతులు ఏకంగా 260 శాతం వృద్ధిని సాధించగా, బంగారం 6,540 శాతం, వెండి



దిగుమతులు 182.81 శాతం పెరగడం విశేషం. అలాగే, ప్రస్తుత ఆర్థిక సంవ త్సరం ఏప్రిల్-జూన్ మధ్య తొలి త్రైమాసి కొత్తిమీర వంటకే కాదు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి మీరు కొత్తిమీర రసం తాగవచ్చు. కొత్తిమీర రసంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి,

ఎందుకంటే ఇందులో అనేక వైద్యం చేసే ఫైటోన్యూట్రియెంట్లు మరియు యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి.కొబ్బరి వలె, కొత్తిమీర మొక్క యొక్క అన్ని భాగాలు వేర్లు, కాండం, ఆకులు మరియు గింజలతో సహా ఉపయోగకరంగా ఉంటాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**